జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 28 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 263 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:17 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## యువత వల్లే స్టార్టప్ విప్లవం

- ప్రపంచానికే ఆదర్శం మన యువత
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌ల ఏర్పాటు
- మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు

న్యూఢిల్లీ,నవంబర్ 27(ప్రజాజ్యోతి): భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి మిగతా12లో..

## బిఆర్ఎస్, బిజెపిలు బిసి ద్రోహులు

మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,నవంబర్27(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్ అంశంపై ప్రభుత్వం కట్టుబడి ఉ ఒదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మిగతా 2లో..



# రాష్ట్ర అభివృద్ధి ప్రతిబింబించేలా డాక్యుమెంట్

భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా ఉండాలి

- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో కనిపించాలి
- ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించాలి
- సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నాం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం
- రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై సమీక్ష

హైదరాబాద్,నవంబర్27(ప్రజాజ్యోతి): పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి మిగతా 12లో..



# 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట

- సింగిల్ బెంచ్ ఉత్తర్వులు కొట్టివేత
- ఉత్తర్వులను సస్పెండ్ చేసిన సీజే ధర్మాసనం
- తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా



హైదరాబాద్,నవంబర్27(ప్రజాజ్యోతి): 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు సీజే ధర్మాసనం జారీ చేసింది. 2015 గ్రూప్-2 నియామకాలు రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పును ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పును పిటిషనర్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది.గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సీజే ధర్మాసనం తదుపరి విచారణను మిగతా 12లో..



# ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రామాణికం కాదు

సుప్రీంకోర్టు స్పష్టం కీలక వ్యాఖ్యలు

చొరబాటుదారులకు ఆధార్ కార్డులపై ఆందోళన

న్యూఢిల్లీ,నవంబర్ 27(ప్రజాజ్యోతి): ఆధార్ కార్డును పౌరసత్వానికి ప్రామాణికం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై ఆందోళన వ్యక్తంచేసింది. పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే,వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా? అంటూ ప్రశ్నించింది. అనేక రాష్ట్రల్లో భారత ఎన్నికల సంఘం చేపట్టి సర్‌ను సవాలు చేస్తూ పిటిషన్స్ దాఖలు అయ్యాయి. దీనిపై బుధవారం విచారణను చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, మిగతా 12లో..

# మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..



- నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్లు షురూ!
- మూడు విడతల్లో జరగనున్న ఎన్నికలు
- ఆదిలాబాద్ జిల్లాలో మరో గ్రామం ఏకగ్రీవం
- తేజాపూర్ ఏకగ్రీవానికి అంగీకారం
- మహబూబ్ పట్నం పంచాయతీ ఎన్నికపై స్టే

హైదరాబాద్,నవంబర్27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాజకీయ సందడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తొలి విడత ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న, రెండో విడత డిసెంబర్ 14న, మూడో విడత డిసెంబర్ 17న జరిగేలా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ పంచాయతీ ఎన్నికలు 12,760 గ్రామ పంచాయతీలు, 1,13, 534 వార్డులకు జరుగుతాయి. నోటిఫికేషన్ విడుదల కావడంతో పలు చోట్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.తొలి దశ నామినేషన్లు వేస్తున్నారు అభ్యర్థులు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి మిగతా 2లో..

## సమస్యల మూలాలను గుర్తించాలి

- వాయు కాలుష్యం సమస్య దిల్లీ సతమతం
- కాలుష్యం ప్రతి ఒక్కరిని వేధిస్తున్న అంశం
- మాదగ్గర వద్ద 'మంత్రదండం' లేదు
- సమస్యను తక్షణమే పరిష్కరించండి
- దిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,నవంబర్ 27(ప్రజాజ్యోతి): దేశ రాజధాని దిల్లీ- ఎన్‌సీఆర్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యం సమస్యపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వాయు కాలుష్యం సమస్య దిల్లీలో నివసిస్తున్న ప్రతి ఒక్కరిని వేధిస్తున్న అంశమని ధర్మాసనం పేర్కొంది. దిల్లీలో కాలుష్య దుస్థితి మిగతా 2లో..

# కేసీఆర్ ఓఎస్డీని విచారించిన సిట్

- ఫోన్ ట్యాపింగ్ కేసుపై విచారణ
- రెండు గంటల పాటు కొనసాగిన విచారణ



హైదరాబాద్,నవంబర్27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా (ఓఎస్డీ) పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ విచారణలో అధికారులు కీలక సమాచారం మిగతా 12లో..

## సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

- 54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు
- పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం
- నిందితులను గుర్తించకపోవడంపై తీవ్ర అసంతృప్తి
- డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం

హైదరాబాద్, నవంబర్27(ప్రజాజ్యోతి): సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు మిగతా 12లో..

## బతుకమ్మకుంట వ్యవహారం

హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం

హైదరాబాద్,నవంబర్ 27(ప్రజాజ్యోతి): హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మిగతా 12లో..

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

- మళ్లీ గెలుస్తాం.. కేసీఆర్‌ను సీఎంను చేస్తాం
- అసలు యుద్ధం 2028లో ఉంటుంది
- తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 27(ప్రజాజ్యోతి): రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం.. అధికారంలోకి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఎపిలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయట పెడుదామని పిలుపు నిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. తెలంగాణ భవన్‌లో మిగతా 12లో..

## కుంభకోణానికి ఆస్కారమే లేదు

- ఇండస్ట్రీయల్ పాలసీప దుష్ప్రచారం
- పొల్యూషన్ ఫ్రీగా చేయడమే లక్ష్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,నవంబర్27(ప్రజాజ్యోతి): ఇండస్ట్రీయల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిగతా 12లో..

# సంపాదకీయం

## రైతులను దెబ్బతీస్తున్న తుఫాన్లు !

మరో తుఫాన్ ద్విత్వాహ్ దూసుకుని వస్తోంది. అది ఎంతటి బీభత్సం సృష్టిస్తుందో అన్న బెంగపట్టుకుంది. తుఫాన్లు వచ్చినప్పుడల్లా రైతన్నలు వణుకుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఏ ఒక్క రైతుకు సక్రమంగా నష్టపరిహారం అందడం లేదు. అందుకే తుఫాన్లు వస్తున్నాయంటే రైతులకు కన్నీరు రావడంతో పాటు, కంటిమీద కునుకు లేకుండా పోతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో రైతులను ముంచేస్తున్నారు. అటు కేంద్రం ఆలస్యంగా సర్వే బృదాలను పంపడం, వారు లెక్కలు వేసి పంపే అరకొర సాయం ఎప్పుడో రైతుల ఖాతాల్లోకి పడుతుందో తెలియని దుస్థితి ఉంది. అందుకే ఇప్పుడు పంటలను త్వరగా అమ్ముకునే దుస్థితిలో ఉన్నారు. తుఫాన్ రానుందన్న హెచ్చరికలతో ధాన్యం నూర్పి అమ్మకాలు సాగిస్తున్నారు. తీరప్రాంతం ప్రకృతి విపత్తులకు శాశ్వత కేంద్రంగా మారింది. రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులతో పాటు వివిధ వృత్తులపై ఆధారపడే లక్షలాది మంది ప్రతి ఏటా ఏదో రకంగా నష్టపోతూనే ఉన్నారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా సహజ విపత్తుల కడలిలో మనుగడ సాగించక తప్పని స్థితి దాపురించింది. ప్రతి ఏడాది రాష్ట్రంపై తుపాన్లు విరుచుకుపడుతున్నాయి. ఈ ఏడాది విరుచుకుపడిన మొంథా తుపాను కూడా తీరని నష్టాన్నే మిగిల్చింది. ఇప్పటికీ అనేకమందికి సరైన పరిహారం అందడం లేదు. ప్రభుత్వాలు ప్రకటించే సాయం అరకొరగా ఉంటున్నాయి. ఇటీవల నష్ట తీవ్రతను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి రైతులు ఇదే విషయాన్ని వివరించారు. తుపాన్ల కారణంగా రాష్ట్రం తరచూ ప్రభావితమౌతోందని, ముందస్తు హెచ్చరికలు చేస్తున్నా, నష్టాన్ని నివారించలేకపోతున్నామంటూ కేంద్ర బృందానికి సిఎం చంద్రబాబు కూడా చెప్పారు. పెరిగిన సాంకేతికత కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించినప్పటికీ, పంట నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని అదుపు చేయడం సాధ్యం కావడం లేదు. పైగా వాతావరణ మార్పుల కారణంగా విపత్తుల తీరు కూడా మారింది. ఊహించని చోట, ఊహించని విధంగా గంటల తరబడి కుండపోతగా వర్షం కురవడం, వాగులు, వంకలు పొంగి అనూహ్య వరదలు చోటు చేసుకోవడం, విపరీతమైన వేగంతో గాలి వీచడం వంటి వైపరీత్యాలు సాధారణంగా మారుతున్నాయి. దీంతో నష్టం భారీగా పెరుగుతోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. నిజానికి మొంథా తుపాన్ ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రాష్ట్రంలోని 443 మండలాల్లోని 3,109 గ్రామాలు తుపాను బారినపడ్డాయి. దాదాపు 10 లక్షల మంది ప్రజలు తుపాను కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. 1.11 లక్షల మంది నిరాశ్రయులైనారు. 1.61 లక్షల హెక్టార్లలో పంటలు నీట మునిగి, 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారు. ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టమూ ఉంది. అయితే, ప్రభుత్వం రూపొందించిన ఈ లెక్కల మీద కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలి మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో 6,384 కోట్ల రూపాయల నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు రూపొందించిన నివేదికలో వ్యవసాయం, మత్స్యకార, చేనేత, పశుసంవర్ధక రంగాలతో పాటు విద్యుత్, రహదారులు, ఇళ్లు, విద్యా సంస్థలు తీవ్రంగా దెబ్బ తిన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. తక్షణ సాయంగా 2,622 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, తీరప్రాంతంలో సముద్ర కోత నివారణ పనుల కోసం ఉప్పాడకు రూ.323 కోట్లు, విశాఖ సమీప ప్రాంతాలకు రూ.203 కోట్లు, శ్రీకాకుళం ప్రాంతానికి రూ.98 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. పంటల బీమా లేకపోవడంతో నష్టాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించి చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్యూమరేషన్ సమయంలో తమను విస్మరిస్తున్నారంటూ కౌలు రైతులు అనేకచోట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటే నష్ట తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉంది. గతంతో పోలిస్తే నష్టం అంచనా కోసం కేంద్ర బృంద త్వరగా పర్యటించి, అంచనాలు వేసినా అవి డబ్బురూపంలోకి వచ్చేది ఎప్పుడో చెప్పలేం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగానే స్పందించిది. అయితే, ఇదొక్కటే చాలదు. కేంద్ర బృందం పర్యటించినంత మాత్రాన నిధులు ఇచ్చినట్లు కాదు. కష్టకాలంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలన్న చిత్తశుద్ధి కేంద్రానికి ఉండాలి. విపత్తుల సమయంలో నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించే వ్యవస్థ రావాలి. అత్యవసర సాయం కింద ఎంతో, కొంత నిధులు వెంటనే ఇచ్చేలా ఏర్పాటు చేయాలి. ఈ నేపథ్యంలో విపత్తు అంచనాలు లెక్కకట్టేందుకు వచ్చే కేంద్ర బృందం పర్యటన తరువాతైనా కేంద్రం ఉదారంగా స్పందించాలి. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన తక్షణ సాయాన్ని వెంటనే విడుదల చేయడంతో పాటు, పూర్తిస్థాయి పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా విడుదల చేయగలగాలి. హుద్‌హుద్ తుపాన్ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యాన్ని రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చూసుకోవాలి. అదే సమయంలో రైతులు, కౌలురైతులతో పాటు నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే! ఆ మేరకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సిద్ధపడాలి. అలాగే ఇందుకోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలి. ప్రత్యేక నిధి ఉంటే తుపాన్ల సమయంలో నష్టపోయిన రైతులకు, ప్రజలను తోణం అదుకునే వీలుంటుంది.

## జవాబుదారీతనం తప్పనిసరి

బాధ్యతారాహిత్యంగా ఉండటం ఏంటి?
ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే
సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,నవంబర్ 27(ప్రజాజ్యోతి): సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించినంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియాకు సంబంధించిన ఓ వివాదంపై గురువారం విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంపై అభ్యంతరకర ప్రశ్నలు అడిగిన ఘటనలో రణ్‌వీర్ వివాదాస్పదుడయ్యారు. ఈ కేసు విచారణకు రాగా, ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. "అసభ్యకరమైన కంటెంట్ అప్‌లోడ్ చేస్తే అది వైరల్ అవుతుంది, లక్షల మంది చూస్తారు. దీన్ని ఎలా నియంత్రిస్తారు? దేశ వ్యతిరేక కంటెంట్ పెట్టినప్పుడు దానికి సదరు క్రియేటర్ బాధ్యత వహిస్తారా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశం కాదని, యూజర్లు సృష్టించే కంటెంట్‌లోని లోపాలను ఇది ఎత్తిచూపుతోందని అన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను వక్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం, ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటివి ఎందుకు జరుగుతున్నాయని కేంద్రాన్ని నిలదీసింది.

## సమస్యల మూలాలను గుర్తించాలి

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో ఈ అంశంపై తక్షణమే విచారణ జరపాలని సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించడానికి తమ వద్ద 'మంత్రదండం' లేదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడానికి గల మూలాలను మొదటగా గుర్తించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఆ తర్వాతే పరిష్కారాలను కనుగొనగలమని అభిప్రాయపడ్డారు. కాలుష్యం అంశాన్ని విచారణకు స్వీకరిస్తాం. అయితే, దీనికి త్వరగా పరిష్కారాలు కనుగొనడానికి మా వద్ద మంత్రదండం లేదు. సమస్యలను గుర్తించి వాటికి అవసరమైన పరిష్కాలను కనుక్కోవాలి. ఈ సమస్యకు గల అన్ని కారణాలను గుర్తించాలి. కాలుష్యం సమస్యకు ఒక కారణం ఉండదు. బహుశా ప్రజలు ఒకే కారణం ఉండవచ్చని భావించవచ్చు. కానీ, కాలుష్యానికి అనేక కారణాలు దోహదం చేస్తాయి. ప్రతి కారణానికి పరిష్కారాలను శాస్త్రవేత్తలు మాత్రమే కనుక్కోగలరు. ప్రభుత్వం ఏదైనా పరిష్కారంతో ముందుకు వచ్చి ఉంటుందని మేము ఆశిస్తున్నాం. కాలుష్యంపై మేము సైతం నిరంతరం పర్యవేక్షణ చేపడుతాం. సోమవారం ఈ అంశంపై విచారణ చేపడుతామని అన్నారు. అంతకుముందు జస్టిస్ బీఆర్ గవాయ్ సీజేఐగా ఉన్నప్పుడు ఆయనతో కూడిన ధర్మాసనం వాయు కాలుష్య సమస్యపై విచారణ చేపట్టింది. రాజధాని పరిసర ప్రాంతాలను ఉద్దేశించి ప్రస్తావించింది. పంజాబ్, హరియాణా, రాజస్థాన్ ప్రభుత్వాలు కాలుష్యాన్ని తగ్గించడానికి నివారణ చర్యలు చేపట్టాలని, క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించింది. ఈ విషయాలను కోర్టులు కూడా తప్పకుండా పర్యవేక్షించాలని పేర్కొంది. కాలుష్యాన్ని అరికట్టడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు సూచించింది. శీతాకాలంలో ఉత్తరాది రాష్ట్రాల్లో గాలి నాణ్యతను మరింత దిగజార్చే కారకాల్లో ఒకటైన పంట వ్యర్థాలు తగలబెట్టడం అరికట్టాలని తెలిపింది. అయితే ఈ విషయంపై పంజాబ్, హరియాణాల నుంచి నివేదికలను కూడా అప్పట్లో న్యాయస్థానం కోరింది. మరోవైపు వాయు కాలుష్య సమస్యపై శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధమైన, పౌర ఆధారిత హరిత వ్యూహాన్ని రూపొందించాలని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని రాష్ట్రాలను ఆదేశించారు. ఢిల్లీ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ అటవీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. పచ్చదనం పెంపు విషయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అటవీ భూమి, రక్షిత ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాలు, చిత్తడి నేలలు, క్షీణించిన అడవులు, నర్సరీల వంటి వాటిని పరిగణించాలని ఆదేశించారు.

# మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..

మొదటిపేజీ తరువాయి..

అవకాశం కల్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 555 పంచాయతీలు, 4952 వార్డు స్థానాలకు మొదటి విడత ఎన్నికలు జరగుతున్నాయి. గురువారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. వరంగల్ 91 పంచాయతీలు, 800ల వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లా 69 పంచాయతీలు , 658 వార్డు స్థానాలు, మహబూబాబాద్ జిల్లా 155 పంచాయతీలు, 1338 వార్డు స్థానాలు, జనగామ జిల్లా 110 పంచాయతీలు,1024 వార్డు స్థానాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 82 పంచాయతీలు, 712 వార్డు స్థానాలు, ములుగు జిల్లా 48 పంచాయతీలు, 420 వార్డు స్థానాలకు గానూ ఎన్నికలు జరగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమయ్యాయి. మొదటి విడతలో 630 గ్రామ పంచాయతీలు, 5,598 వార్డులకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు. నల్గొండ జిల్లాలో నల్గొండ, చందూరు రెవెన్యూ డివిజన్లలోని 318 గ్రామ పంచాయతీలు, 2,870 వార్డులకు నామినేషన్లు ప్రక్రియ కొనసాగుతోంది. సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి రెవెన్యూ డివిజన్లలోని 159 గ్రామ పంచాయతీలు, 1,442 వార్డులకు నామినేషన్లు జరుగుతోంది. యాదాద్రి - భువనగిరి జిల్లాలో భువనగిరి రెవెన్యూ డివిజన్‌లోని 153 గ్రామ పంచాయతీలు, 1,286 వార్డులకు నామినేషన్లు ప్రక్రియ కొనసాగుతోంది. ఈరోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో... తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం మొదలైంది. ఆదిలాబాద్ జిల్లాలో 166, మంచిర్యాల జిల్లాలో 90, నిర్మల్ జిల్లాలో 136, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 114 సర్పంచ్, వార్డు స్థానాలకు తొలివిడత ఎన్నికలు జరుగుతోంది. తెలంగాణ పల్లెల్లో ప్రజాస్వామ్య ఎన్నికల సందడి మొదలైంది. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కావడంతో రాష్ట్రం మొత్తం ఎన్నికల వాతావరణం లోకి ప్రవేశించింది. దీనితో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమయ్యింది. నామినేషన్ రోజు మరో సర్పంచ్ ఏకగ్రీవమయ్యారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని తేజపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తేజపూర్ గ్రామపంచాయతీకి పరిధిలోని సాలెగుడా, డొబ్బిగూడ , తేజపూర్ గ్రామ పటేల్ల ఆధ్వర్యంలో సమావేశమై స్వచ్ఛందంగా ఎన్నికలు నిర్వహించకుండా కోవా రాజేశ్వర్‌ను సర్పంచ్‌గా మరో 8 మంది వార్డు సభ్యులను ఎన్నుకున్నారు. మరోవైపు.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజునే తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు అయింది. రుద్రంగి మండలంలోని రూపులా తండాలో సర్పంచ్ పదవికి జవహర్ లాల్ నాయక్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అక్కడ ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ఏకగ్రీవ నిర్ణయానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి మద్దతు తెలపడంతో పోటీ అవసరమే లేకుండా పోయింది. జవహర్ లాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎంపికైన వెంటనే తండా అంతటా టపాసులు కాల్చి వేడుకలు జరుపుకున్నారు. మహబూబాబాద్ జిల్లా మహబూబ్ పట్నం గ్రామ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు ఒక సర్పంచ్, మూడు వార్డు స్థానాలు ఎలా రిజర్వ్ చేశారంటూ హైకోర్టు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మహబూబ్ పట్నంలో మూడు ఎస్టీ కుటుంబాలకు చెందిన ఏడుగురు ఓటర్లు ఉన్నారు. వీరికి సర్పంచ్‌తో పాటు మూడు వార్డులు కూడా కేటాయించారు. ఈ రిజర్వేషన్లు మార్చాలని గ్రామానికి చెందిన యాకూబ్, శ్రీకాంతాచారి, లింగయ్య, విజయ్, వెంకటమల్లు, పోలు నాగయ్య తదితరులు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. గతంలో మహమూద్‌పట్నం గ్రామ పంచాయతీ నుంచి తండాలను వేరు చేసి కొత్త పంచాయితీలు ఏర్పాటు చేశారని, దీంతో ఆ గ్రామంలో 576 ఓట్లు ఉన్నట్లు పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. 199 మంది ఎస్సీలు, 358 మంది బీసీలు, 13 మంది ఓసీలు, ఏడుగురు ఎస్టీలు ఓటు హక్కును కలిగి ఉన్నారని చెప్పారు. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించడంతో సర్పంచ్ స్థానంతో పాటు 3 వార్డులు దక్కాయి. దీనిపై హైకోర్టును ఆశ్రయించడంతో ఎన్నికలను రద్దు చేస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కిష్టాపురం గ్రామ సర్పంచ్‌గా కొండం రంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామ సర్పంచ్‌తో పాటు 8 మంది వార్డ్ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొండం రంగారెడ్డి బ్రదర్స్ గ్రామానికి అనేక సేవా కార్యక్రమాలు చేశారు. దీంతో ఆ గ్రామస్తులంతా ఏకమై పార్టీలకతీతంగా సర్పంచ్‌గా రంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అయితే, హైకోర్టు ఆదేశాల కారణంగా ములుగు, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోని 32 పంచాయతీలకు ఎన్నికలు జరగవు. తొలి విడతకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలవ్వడంతో.. ఈ దశలో 189 మండలాల్లో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు పూర్తి చేయాలని ఎస్ఈసీ కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. తొలి విడతకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. రోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. తొలి విడత నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ నవంబర్ 29. ఆ తర్వాత నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3 వరకు అవకాశం ఉంది. డిసెంబర్ 11న పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. ఈ ఎన్నికల కోసం గ్రామాల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రదర్శిస్తారు. బ్యాలెట్ పేపర్లతో ఓటింగ్ జరుగుతుంది. నోటా (నాన్ ఆఫ్ ది అబౌవ్) ఆప్షన్ కూడా ఉంటుంది. పోలింగ్ పూర్తయిన అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి లెక్కింపు ప్రారంభమై, పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటిస్తారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు లేదా తదుపరి రోజు పూర్తి అవుతుంది. మొత్తం 31 జిల్లాల్లో 545 మండలాల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. ఓటర్ల సంఖ్య 1.66 కోట్లు, వీరిలో మహిళలు 85.12 లక్షలు, పురుషులు 81.42 లక్షలు ఉన్నారు. రిజర్వేషన్ల పట్ల వివాదాలు ఉన్నప్పటికీ, బీసీలకు 17.08 శాతం (2,176 పంచాయతీలు) కేటాయించారు. దీనిపై బీసీ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు కీలకం. గత 20 నెలలుగా ప్రత్యేక అధికారులు పరిపాలన చేస్తున్నారు. ఇప్పుడు కొత్త నాయకులు ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఎస్ఈసీ ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ (9240021456) ఉంది. మొబైల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు. ఈ ఎన్నికలతో గ్రామాల్లో మార్పు రావాలని ఆశిస్తున్నారు. మొత్తం ప్రక్రియ డిసెంబర్ 17తో ముగుస్తుంది. ఓటర్లు తమ హక్కును వాడుకోవాలని ఎస్ఈసీ పిలుపునిచ్చింది.






## బిఆర్ఎస్, బిజెపిలు బిసి ద్రోహులు

మొదటిపేజీ తరువాయి..

బీసీల కోసం పోరాడేది తాము మాత్రమేనని, ఇతర పార్టీలు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం మొసలి కన్నీళ్లు కారుస్తున్నాయని తీవ్ర విమర్శలు చేశారు.. బీఆర్ఎస్, బీజేపీ. బలహీనవర్గాల ద్రోహులు అని మండిపడ్డారు.. గతంలో ఇతర రాష్ట్రాల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ, ఈ పరిమితిని అధిగమించేందుకు ప్రభుత్వం సేకరించిన డాటా, నివేదికలు ఆధారంగా కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. అసలు బిసి కోటాపై కోర్టులో ఇంప్లీడ్ ఎందుకు కాలేదు? అని పొన్నం ప్రశ్నించారు.. సిగ్గులేకుండా బయట విమర్శలు చేసే బీఆర్ఎస్ నాయకులు కోర్టులో మాత్రం లేరు అని మంత్రి ఆరోపించారు. కోర్టులో రిజర్వేషన్ నిలిపేస్తే బీఆర్ఎస్ నేతలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. అటు.. బీసీ రిజర్వేషన్ల అమలులో అడ్డంకులు తొలగించేందుకు కేంద్రం సహకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న నిధులు ఇప్పించేందుకు బీజేపీ నేతలు ప్రయత్నం చేయడం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు 42? రిజర్వేషన్లతోనే జరపాలన్న ఆలోచన ఉందని తెలిపారు పొన్నం.. ఇక బీసీ సర్వేలో పాల్గొనని పార్టీలకు మాట్లాడే నైతిక హక్కు లేదని పొన్నం తీవ్రంగా హెచ్చరించారు. కేంద్రంలో మా ప్రభుత్వం ఉంటే గంటల్లో బీసీ రిజర్వేషన్ అమలు అయ్యేదన్న ఆయన.. మేము కోర్టులో చేస్తున్న పని మీకూ తెలుసు. తెలిసీ మాపై ఆరోపణలు చేయొద్దు. సలహాలు ఇవ్వండి.. తీసుకుంటాం.. కానీ, రాజకీయ పార్టీల ఒత్తిడికి లోనవ్వొద్దు అని సచించారు.. బీజేపీ?బీఆర్ఎస్ బీసీ ద్రోహులు అని మండిపడ్డారు పొన్నం.. బలహీన వర్గాల పట్ల బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అన్యాయం చేశాయని తీవ్రంగా మండిపడ్డారు. రాజ్యాంగం ఏం చెబుతుందో తెలియకపోతే తెలుసుకోవాలి. గిరిజన ప్రాంతాల్లో వారికి హక్కుగా రిజర్వేషన్ ఇవ్వాలి.. బీసీ సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదం అని వ్యాఖ్యానించారు.

## యువత వల్లే స్టార్టప్ విప్లవం

మొదటిపేజీ తరువాయి..

ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-%×%'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు.



వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా

# చేపట్టిన "దీక్షా దివస్" తెలంగాణ గతిని మార్చింది

- మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంపీ, మాజీ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్
- ఈ నెల 29న "దీక్షా దివస్"లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి





**మంచిర్యాల, 27, నవంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ నేత కేసీఆర్ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్ష చేపట్టిన 29,నవంబర్, 2009 తెలంగాణ గతిని మార్చిన " దీక్షా దివస్" అని, ఈ నెల 29 న జరిగే దీక్షా దివస్ రోజున కార్యకర్తలు, నాయకులు, బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు, సింగరేణి కార్మికులు, అనుబంధ సంఘ సభ్యులు జిల్లా పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలిరావాలని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంపీ, మాజీ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపు నిచ్చారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం నవంబర్ 29 న చేపట్టే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలతో జిల్లా స్థాయి సన్నాహక సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు (మంచిర్యాల), దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి) , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ నేత కేసీఆర్ గ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్ష చేపట్టిన నవంబర్ 29 తెలంగాణ గతిని మార్చిన " దీక్షా దివస్" అని ,ఈనెల 29వ తేదీన మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ కార్యక్రమానికి సంబంధించి మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించి కార్యక్రమం విజయవంతం కొరకై పార్టీ శ్రేణులకు బాల్క సుమన్ దిశా నిర్దేశం చేశారు. దీక్ష దివాస్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యేనడిపెల్లి దివాకర్ రావు కూడా మాట్లాడారు నవంబర్ 29 న దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి మూడు నియోజకవర్గాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వాంకిడిలో రోడ్లపై విచ్చలవిడిగా ఇసుక ట్రాక్టర్లు ప్రయాణం....



**వాంకిడి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలంలో రోడ్డుపై ఇసుక ట్రాక్టర్లు విచ్చలవిడిగా ప్రయా ణించడంతో ప్రజలకు ప్రమా దకరంగా మారింది. ప్రాణా లను అరచేతిలో పెట్టుకుని ఇసుక ట్రాక్టర్ల వెనుక ప్రయాణించాల్సి వస్తోందని వాహనదారులు వాపోతు న్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని రాకపోకలు సురక్షితంగా ఉండేలా చూడాలని వాహనదారులు కోరారు. మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్లు ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న మైనింగ్ అధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపించారు. మండల కేంద్రంలోని పలు వాగుల నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఇష్టానుసా రంగా వాగులు, వంకల్లో ఇసుక తవ్వుతున్నారు. ట్రాక్టర్లలో పట్టణ ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రంలోని పలు వాగుల నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు.

## నిజాయితీగా నిజాయితీ పరుడికి ఓటు వేసి అభివృద్ధిని నిగ్గదీసి అడుగు:జైరామ్



**వాంకిడి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** కొమురంభీం ఆసిఫా బాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లా రైతు సంఘం కన్వీనర్ జైరాం ప్రజాజ్యోతి పత్రికతో మాట్లాడారు.. ఓటర్లకు పలు సూచనలను ఆయన చేశారు. డబ్బులకు,మద్యానికి ఇతర ఏ వాటికి లొంగ కుండా ఓటర్లు ఓటు వేయాలని కోరారు.గ్రామాల్లో నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సమస్యలను తీర్చే వ్యక్తిలను సర్పంచ్ గా గెలిపించాలని ఆకాంక్షించారు.మాయమాటలు చెప్పి మభ్యపెట్టె వారికి లొంగిపోయి ఐదేళ్లు బానిసలుగా కావొద్దని సూచించారు. ఇంకెన్నాళ్లు ఐదు వందలకు, వెయ్ రెండు వేలకు బానిసలుగా ఐదేళ్లు బతకడం ఏంటని భావించారు. నిజాయితీగా ఓటు వేసి నిజాయితీ పరులను సర్పంచ్ గా గెలిపిస్తే సమస్యలు వచ్చిన ప్పుడు నిగ్గదీసి అడిగే దమ్ముంటు0దని అన్నారు. ఇకనైనా ఓటర్లు మారాలని గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా ప్రజల కష్టసుఖాలను తెలుసుకునే నాయకుడిని సర్పంచ్‌గా గెలిపించాలని కోరారు.

# ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్ట్‌లు సాధారణ ప్రసవాలకు ముందుండాలని సిజిరియన్లకు దూరం ఉండాలి



**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత**




**మంచిర్యాల, 27, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్ట్ లందరూ సాధారణ ప్రసవాలకు ముందుండాలని, సిజిరియన్లకు దూరం ఉండాలని, " సాధారణ ప్రసవాలే ముద్దు- సిజేరియన్లు వద్దు" అనే నినాదంతో జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత పిలుపు నిచ్చారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల గైనకాలస్టులు తో గురువారం ఆసుపత్రులలో ప్రసవాలు, లింగ నిర్ధారణ పైన సమీక్షను నిర్వహిం చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని 29 మంది ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్ట్ స్త్రీ వ్యాధి నిపుణులు ఇందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, జిల్లాలోని ముఖ్యంగా మొదటి కాన్పుకు వచ్చే గర్భవతులకు సాధారణ ప్రసంవం చేయాలని, ప్రసవ, గర్భవతుల వివరాలను రోజువారీగా నమోదు చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా ప్రతి స్కానింగ్ కేంద్రంలో వివరాలను అందుబాటులో ఉంచాలని, పిసిపి ఎన్‌డిటి యాక్ట్ ప్రకారం గా నడుచుకోవాలని, ప్రతి గర్భవతికి చేసే స్కానింగ్ వివరములను ఎఫ్ఎఫ్ ఫార్మేట్‌లో నమోదు చేయాలన్నారు.

అదేవిధంగా ధరల పట్టికను, అందిస్తున్న వైద్య సేవలు వివరాలను, గర్భవతులకు బాలింతలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను గోడపై అతికించాలన్నారు. లింగ నిర్ధారణ చేయబడదని, లింగ నిర్ధారణ గురించి అడిగిన వారికి, చెప్పిన వారికి చట్టరీత్యా చర్య తీసుకున్న బడునని, ముఖ్యంగా కౌన్సిలింగ్ ద్వారా వైద్యులు తల్లికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం సి హెచ్ డాక్టర్ అరుణశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అప్పల ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్ వెంకటేశ్వర, ప్రశాంతి డిపిఓ, ప్రవళిక, భాగ్య, డిడియంలో సీనియర్ గైనకాలజిస్ట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి జడ్పీ విద్యార్థుల ఎంపిక



**రామకృష్ణాపూర్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక జడ్పీ బాలుర పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఆర్.రాంచరణ్ ఠాగూర్ స్టేడియంలో ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలల్లో అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పిజికల్ డైరెక్టర్ జి. మంజుల తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే జనవరి 28 నుండి మూడు రోజుల పాటు మేడ్చల్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలలో రాంచరణ్ పాల్గొననున్నట్టు వెల్లడించారు. క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి, శిక్షణపట్ల అంకితభావంతో రాంచరణ్ చూపిన ప్రతిభ ప్రశంసనీయమని తెలిపారు.గత నెలలో ఇదే పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి సి. హెచ్. దిలిప్ ఫుట్‌బాల్ అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు విశేష గౌరవం తెచ్చిపెట్టిందని ప్రధానోపాధ్యాయులు గుర్తుచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు ఇద్దరు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బీసీలకు తొలిసారిగా రిజర్వేషన్ల హక్కును అందించిన మహనీయుడు, బీసీ రిజర్వేషన్ల ప్రదాత వీపీ సింగ్

- మంచిర్యాల జిల్లా బీసీ ఐక్య వేదిక నాయకులు - మంచిర్యాలలో వీపీ సింగ్ 17వ వర్ధంతి సభ



**మంచిర్యాల, 27, నవంబర్ (ప్రజాజ్యోతి) :** దేశంలో మెజార్టీ వర్గమైన బీసీలకు తొలిసారిగా రిజర్వేషన్ల హక్కును అందించిన మహనీయుడిగా దివంగత మాజీ ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ చరిత్రలో నిలిచిపోతారని వివిధ మంచిర్యాల జిల్లా బీసీ ఐక్య వేదిక బీసీ సంఘాల నాయకులు కొనియాడారు. బీసీ ఐక్య వేదిక అధ్వర్యంలో గురువారం మంచిర్యాల బీసీ భవన్ లో వీపీ సింగ్ 17 వ వర్ధంతి సభను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీపీ సింగ్ చిత్రపటానికి పూలతో అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు .1990 లో మండల్ కమిషన్‌ను అమలు పరిచిన వీపీ సింగ్, బీసీలకు 27 శాతం రిజర్వేషన్ లను అందించి, బీసీల అభ్యున్నతికి కారకుడయ్యాడన్నారు. అగ్రవర్ణపు ఠాకూరు కులానికి చెందిన వాడైన కూడా వీపీ సింగ్ బీసీలకు అండగా నిలిచి బీసీ బాంధవుడిగా చరిత్రకెక్కాడని వారు కొనియాడారు. బీసీ ఉద్యమాన్ని దేశ పునర్నిర్మాణానికి సహకరించే ప్రజాస్వామిక ఉద్యమంగా మలిచిన ఘనత వీపీ సింగుకు దక్కుతుందన్నారు. బీసీల రిజర్వేషన్లను అడ్డుకోవడానికి నాడు బీజేపి నాయకులు అద్వానీ, నరేంద్ర మోడిలు మండల్‌కు పోటీగా కమండల్ ఉద్యమాన్ని నడిపి వీపి సింగును పదవి నుంచి దించేసారని తెలిపారు. పదవి పోయినా, బీసీల సంక్షేమానికి కట్టుబడిన త్యాగజీవిగా వీపీ సింగు నిలిచాడని తెలిపారు. వీపి సింగు అందించిన స్ఫూర్తితో నేటి కాలపు బీసీలు ఉద్యమించి 42 శాతం రిజర్వేషన్లను, సమాన హక్కులనూ సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సామాజిక ఉద్యమ నాయకులు కామిల్ల జయ రావు, బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, సింగరేణి ఐక్యవేదిక నాయకులు నీరటి రాజన్న, కైలాసం, చలమల్ల అంజయ్య, చిట్టవేన రాజు, తాడూరి పోషన్న, పెద్దపల్లి కోటిలింగం, బుస్సా యాదగిరి, శ్రీనివాస్, మూర్తి, రవూఫ్, ముద్రగడ రమేష్, మోర చరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఆంజనేయస్వామి దీక్షలు







**మామడ నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ప్రతి సంవత్సరం అంజన్న భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉంది. సాత్విక ఆహారం తీసుకుంటూ రామ నామంలో లీలం కావడంలతో పాటు, భక్తులు సామూహిక పూజలు, రతాలు నిర్వహిస్తు న్నారు. 11 రోజులు, 21,41 ఒక్క రోజుల దీక్షలు చేపడు తున్న భక్తులు తమ భక్తిని చాటుకుంటూ కోరి కోరికలు తీర్చమంటూ ఆంజనేయ స్వామి వేడుకుంటారు. ఇక్కడ ఉమ్మడి ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలోని పొన్కల్ గ్రామంలో అంజన్న దీక్షపై మరింత సమాచారం - మరిన్ని వివ రాలు...! గురు స్వామి: మామిడి మండలంలోని ఫోన్ కాల్ గ్రామానికి చెందిన హనుమాన్ దీక్ష స్వాములు గురు స్వామి గంగన్న ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా అనగా 2002 నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం అంజన్న స్వామిని కొలుస్తూ వస్తున్నారు. అలాగే ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం కు సాహూహికంగా పాదయాత్రను నిర్వహిస్తున్నారు.

**అశోక్ స్వామి:** ప్రతి సంవత్సరమా ఆరాధ్య దైవమైన శ్రీ ఆంజనేయ స్వామి వారిని గోదావరి నిధి తీరంలో శ్రీ నాగదేవత అమ్మవారి ఆలయంలో అనుకుని ఉన్న శ్రీ హనుమాన్ మందిరం వద్ద సన్నిధానంలో ఎంతో వైభవంగా నిత్యం పూజారి కార్యక్రమాలను మేము నిర్వహించేవారము, కానీ ఈ సంవత్సరం మినీ సదర్ మైడ్ బ్యారేజ్ బ్యాక్ వాటర్ వల్ల ఆలయం, సన్నిధానం సగానికి మునిగిపోయింది, కావున ప్రస్తుతం వేరే ప్రాంతంలో నూతన సన్నిధానం ఏర్పాటు చేసుకొని స్వామివారిని పూజిస్తున్నట్లు తెలిపారు.

# ఓ ఓటర్ అన్న... జర నీ ఓటు భద్రమే...- ఎలిగేటి వంశీ కృష్ణ నేత





**మామడ, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** నేను నాదేశ ప్రజలకు కత్తి చేతికి ఇవ్వలేదు.ఓటుహక్కు ఆయుధంగా ఇచ్చాను.పోరాడి రాజులవుతారో ... అమ్ముకుని బానిసలవుతారో అది వారిచేతుల్లోనే ఉంది." అని ఏనాడో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెలవిచ్చారు. అలాగే "గుడ్లగూబ పగలు చూడలేదు... కాకి రాత్రి చూడలేదు.. ఓటును అమ్ముకునే ప్రజలు ప్రగతిని ప్రజాస్వామ్యాన్ని చూడలేరని" అబ్దుల్ కలాం చెప్పారు."ఈ ఎన్నికలు తో ఎన్నిక కావడాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా అంటారని అబ్రహాం లింకన్ ఏనాడో సెలవిచ్చారు.".ప్రజాస్వామిక దేశమైన మనదేశంలో అన్నిరాష్ట్రాలు భారత రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ, దానను సారంగా నడుసుకుంటూ జీవితాలను కొనసాగిస్తున్నారు. అందులో భాగాంగాన్నే మనదేశంలో కూడా వంశాను క్రమ పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకువచ్చామని అనుకుంటున్నాము.రాష్ట్ర అభివృద్ధి అనేది.. అక్కడ వుండే పాలకులమీద ఆధారపడిఉన్న దన్నది అందరికీ తెలిసిందే పాలకులు ఎన్నికకాబడాలంటే అది ఓటరుచేతుల్లో ఉంటుంది. ఇదికూడా మీకు తెలిసిందే.అంటే ఒకమంచివ్యక్తిని ఎన్నుకోవాలంటే ఓటరుయొక్క పాత్ర ఏ మేరలో ఉంటుందో అవగతమవుతుంది. అలాంటి సమయంలో ఓటరు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి,మంచి వ్యక్తిని ఎన్నుకొని, మంచి వ్యక్తిత్వం ఉన్న స్వభావం కలిగిన వ్యక్తిని అసెంబ్లీకి పంపడానికి పూనుకోవాలి. కానీ ఓటుహక్కును దుర్వినియోగ పరుచుకోవద్దు.ఓటుహక్కు అనేది భారతీయులకు భారతరాజ్యాంగం ఇచ్చిన గొప్ప ఆయుధం కావున దానిని సమాజాభివృద్ధికై ఉపయోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏమిటంటే గ్రామీణ సమాజాలల్లో వుండే ఓటర్లకు ప్రజాస్వామిక విధానంపట్ల సరైన అవగాహనలేక,తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. అంటే ఒకకారణం ఉంటుంది. కానీ నగరాలలో ఎంతో అక్షరాస్యత కలిగిఉండి రాజ్యాంగంపట్ల, ప్రజా స్వామిక విధానంపట్ల, ఓటుయొక్క ప్రాధాన్యత గురించి అవగాహన ఉండి. వారే తమ ఓటుహక్కును వినియోగించుకోకుండా. పాలకులను ఎన్నుకోకపోవడం దేనికి నిదర్శనమోబ అర్థంకాని పరిస్థితి.వివిధ రాజకీయ పార్టీలు తమ ప్రచారంలో భాగంగా ఒకరి పైమరొకరు విమర్శించుకుంటూ,ఒకరిపై మరొకరుచివాట్లు పెట్టుకుంటూ అమలుకాని హామీలను ఇచ్చుకుంటూ, సినిమా డైలాగుల మేరలో పంచులు విసురుకుంటూ, పేద ప్రజలకు ఎన్నో వాగ్దానాలను ఇస్తారు. పలు నియోజకవర్గాలలో వివిధ రాజకీయ పార్టీలపక్షాన నాయకులు పోటీలో నిలబడితే, మరికొంతమంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ఒకమంచివ్యక్తిని ఎన్నుకోవడంలో ఓటరు యొక్క ప్రాధాన్యత ఎంతుందో తెలియకనే తెలుస్తుంది. ఈ సమయంలో ఓటరు మహాశయులు ఆలోచించి సక్రమమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోకపోతే మరో ఐదేళ్ళు అభివృద్ధికి ఆమడదూరంలో భవితవ్యం ఉండక తప్పదు. ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో 2025లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటికే ఎన్నికలకమిషన్ జరగబోవు ఎన్నికలకు అన్నిరకాల ఏర్పాట్లను పూర్తిచేసి, విధినిర్వహణలో ఉన్న సిబ్బందితో పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని ముగించుకొని, ఎన్నికల ప్రక్రియను సజావుగా విజయవంతం చేయడానికి నిబంధనమైపోయింది. ఇక చివరిగా మిగిలింది రాష్ట్ర భవిష్యత్తును భవిష్యత్తును అభివృద్ధిదశలోకి అభివృద్ధిదశలోకి తీసుకుపోయే నాయకులను ఎన్నుకునే ఓటర్ల చేతుల్లోనే మిగిలిఉన్నది. గత రెండుమూడు మాసాల నుండి రాష్ట్రంలోనే అన్ని రాజకీయపార్టీలలో ఉన్న నాయకులు స్వంత తమపరిధిలో ప్రచారపర్వం కొనసాగించి,చివరి అంకంకోసం నిమగ్నమైపోయారు.ఈ ప్రచారాలలో ఎన్నో ఆసక్తికర విషయాలు, సంఘటనలు చోటుచేసుకోవడం ఒక్కెత్తైతే, వివిధ న్యూస్ చానల్స్ లలో నిర్వహించే చర్చకార్యక్రమాలలో రాజకీయ విశ్లేషకులు మేధావులు. రాజకీయవేత్త లు ఇచ్చిన సమాచారం సైతం రాష్ట్రప్రజలను ఆలోచింపజేసిందనడంలో నిజంలేకపోలేదు.ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే పార్టీలో నిర్వహించిన సర్వేలు మినహాయిస్తే, వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేలు సైతం ఒక్కొక్కసారి ఒకపార్టీకి,ఒక్కొక్క అభ్యర్థికి ఆమోదం పలుకుతుందని చెప్పడం,ఒక్కెత్తైతే, క్షేత్రస్థాయిలో సైతం కొంతమంది పలు సమయాల లో ఎవరికి మద్దతునిస్తున్నారో తెలియకుండా ఒకింత ఆందోళనలకు గురిచేస్తున్నారనడంలో ఎలాంటి అవాస్తంలేదు. ఇదియేగాకుండా ప్రధాన రాజకీయ పార్టీలు ఒకరిపై మరొకరు చేసుకున్న ఆరోపణలు ప్రతి ఆరోపణలు అందరూ తిలకించారు. చివరగా అన్ని అంశాలను పరిగణ లోకి తీసుకొని వాస్తవాలను చర్చించి నిక్కచ్చైన నాయకుడిని ఎన్నుకోవడానికి నిర్ణయం తీసుకోవా ల్సిన ఆవశ్యకత మిగిలి ఉన్నది. ఎలక్షన్ కమిషన్ విధించిన పరిమితుల మేరకు ఇక నిర్ణయం మన చేతిలోనే..!

## శ్రీ వీరాంజనేయ శివ సాయి జంగల్ హనుమాన్ ఆలయ అధ్యక్షులుగా కొక్కుల ప్రదీప్



**ఖానాపూర్ నవంబర్ 27(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా పవిత్ర ఉత్తరవాహిని ఖానాపూర్ పట్టణంలోని శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది దీనికి అధ్యక్షులుగా కొక్కుల ప్రదీప్ ఎన్నుకున్నారు గత 17 సంవత్సరాలుగా ఉపాధ్యక్షుడిగా ముఖ్య సలహాదారుగా ప్రధాన కార్యదర్శిగా పదవులు చేపట్టిన కొప్పుల ప్రదీప్‌ను మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ బక్క శెట్టి కిషోర్ ఆకుల శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి రామ నాయక్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం అశోక్ రావు చల్ల చంద్రహా స్ గౌరిక రాజు మల్లేష్ విలాస్ రాజేశ్వర్ గంగాధర్ హిందూ ఉత్సవ కమిటీ కమిటీ అధ్యక్షులుమంత్రరాజ్యం సురేష్‌అల్లాడి వెంకటేశ్వర్లు రాచమల్ల రాజశేఖర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ వీడిసి అధ్యక్షులు బిసి రాజన్న మడిగల గంగాధర్ సింగ్ ప్రవీణ్ బిసి రమేష్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్‌ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా పాత అధ్యక్షునికి వీడుకోలు పలుకుతూ కొత్త అధ్యక్షుడుకి స్వాగతం పలికి ఆలయ అర్చకులు రామోజీల శశిధర్ శర్మ ప్రత్యేక పూజలు జరపగా కమిటీ శాలువాలతో సత్కరించారు త్వరలో రానున్న సాయిబాబా వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని పలువురు కోరారు నూతన అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఆలయ కమిటీ అధ్యక్షులు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి వార్షికోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అందరితోపాటు కలిసి పని చేస్తామని అన్నారు.

## ఈవీఎం ల స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు(ఈవీఎం)లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో



కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ హత్య కేసులో ప్రధాన నిందితులు అరెస్టు

గద్వాల నవంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామ మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడు హత్య కేసులో ప్రధాన నిందితులు అరెస్టు చేసి,రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు ఛేసిన





విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.నిందితుల నుంచి 8,50,000 రూపాయలు,4కార్లు,1-బొలేరో,2బైక్ లు,11 మొబైల్ స్వాధీనం చేసుకున్నారు.రిమాండ్ కు తరలించిన వారిలో మిల్లు వీరన్న,కుర్వ సురేందర్,బోయ వీరన్న,తెలుగు మధు బాబు,తెలుగు కృష్ణ,సంజీవులు,బైరీ సుంకన్న,బైరీ కేశన్న, ప్రభుస్వామి,హరిజన్ రాజేశ్ ఉ ండగా,కర్నూల్ జిల్లాకు చెందిన ఈశ్వర్య గౌడ్ పరారిలో ఉ న్నారు.

## శాంతియుత ఎన్నికల దిశగా చర్యలు వేగం

మహబూబ్ నగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో) స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యలపై జిల్లాలో వేగంగా పురోగతి కొనసాగుతోంది. ఎన్నికల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బుధవారం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయిని దేవిని జిల్లా ఎస్పీ దరావత్ జానకి మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం,



రోడ్లు మరియు భావనల అతిథి గృహంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ భద్రతా బందోబస్తుపై వివరాలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ అల్లిపూర్ గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లు, జనసందర్భం, నామినేషన్‌కు సంబంధించిన సౌకర్యాలను సమీక్షించారు. ఈ సందర్శనలో మహబూబ్‌నగర్ రూరల్ ఎస్సై విజయ్ పాల్గొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా జరగాలన్న లక్ష్యంతో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో చట్టం, నియమాలు ఉల్లంఘించే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

## పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న మందడి సరోజ్ రెడ్డి అడ్డాకుల.

నవంబర్ 27 (ప్రజా జ్యోతి ) అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహేష్ యాదవ్ కుమార్తె చిన్నారి శాన్వి పుట్టిన రోజు వేడుకలలో హైకోర్టు అడ్వకేట్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



మందడి సరోజ్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

నాగర్ కర్నూల్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) తాడూర్ మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సన్నరకం వరికి రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని ఆరా తీశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం కల్పించిన అన్ని వసతులను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో వరి కొనుగోలు ప్రక్రియల రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్



సూచించారు. కొనుగోలు ప్రక్రియను చేపట్టిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా ఎప్పటికప్పుడు ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేసి వెంటనే రైతుల వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు.రైతుల నుండి ఎలాంటి ఫిర్యాదులు అందకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వరి కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హన్వాడలో భయానక రోడ్డు ప్రమాదం - మంటల్లో మరో ప్రాణం

మహబూబ్ నగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్ నగర్ జిల్లా హన్వాడలో అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం



భయానక రూపం దాల్చింది. పెద్ద ట్రైలర్ మరియు ఆయిల్ ట్యాంకర్ ఎదురెదురుగా ఢీకొనడంతో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు ఒక్కసారిగా ఎగసిపడటంతో ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందినట్లు సమాచారం. ఘటన తరువాత తక్షణమే స్పందించిన స్థానిక పోలీసులు, ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. భారీగా ఎగిసిన అగ్నిజ్వాలలను నియంత్రించేందుకు ఫైర్ టీమ్ రాత్రంతా శ్రమించగా, పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను నిలిపివేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.
ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ దరావత్ జానకి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రక్షణ చర్యలను పర్యవేక్షించారు. ఫైర్ మరియు పోలీసు విభాగాల మధ్య సమన్వయం సక్రమంగా జరిగి పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు వెల్లడించారు.
జిల్లా ఎస్పీ ఫైర్ సిబ్బందికి, పోలీసులకు అవసరమైన మార్గదర్శకాలు అందజేసి చుట్టుపక్కల ప్రాంతాల్లో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తి నియంత్రణలోకి వచ్చిందని పోలీసులు తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణపై మఖ్తల్ లో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహణ

### -అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్,డీఎస్పీ నల్లపు లింగయ్య సమక్షంలో పోలీస్ సిబ్బంది ప్రాక్టికల్ ప్రదర్శన

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 27 (ప్రజా జ్యోతి): రాబోయే స్థానిక ఎన్నికల దృశ్య ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణ మరియు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు జిల్లా



ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మైదానంలో మఖ్తల్ పోలీసులు, ప్రత్యేక సాయుధ బలగాలు కలిసి విస్తృత స్థాయిలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉ ంచుకుని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, పోలీసు సిబ్బందికి మాబ్ కంట్రోల్‌లో అనుసరించాల్సిన విధానాలు, కార్యాచరణ ప్రణాళికలు, గందరగోళ లేదా అత్యవసర పరిస్థితులు నెలకొన్నప్పుడు తక్షణ స్పందన సామర్థ్యం, ప్రజల ప్రాణ రక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడిందని ఆయన పేర్కొన్నారు. మాక్ డ్రిల్‌లో భాగంగా ఫుట్ ఫార్మేషన్, టీమ్ కోఆర్డినేషన్,హెచ్చరిక విధానాలు,చట్టపరమైన చర్యల అమలు పద్ధతులు వంటి అంశాలను సిబ్బంది ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ఈ శిక్షణ ద్వారా పోలీసులు అనూహ్య పరిస్థితుల్లో మరింత చాకచక్యంగా, సురక్షితంగా ఎలా స్పందించాలో అవగాహన పొందారని అదనపు ఎస్పీ తెలిపారు.
ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ప్రొఫెషనలిజం, సేవాభావంతో మాబ్ కంట్రోల్ నిర్వహించగలగాలి అని తెలిపారు.
ఇలాంటి మాక్ డ్రిల్లులు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా సిబ్బంది స్పందనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు స్మోక్ గన్స్, ఫైర్ ఇంజన్ ద్వారా మాబ్ పై ఎలా ఫైర్ చేయాలి, ఎలాంటి పరిస్థితుల్లో ఏ విధమైన ఫైర్ వాడాలి అనే అంశాలను లైవ్ గా డెమో చేసి చూపించారు. దీనితో పోలీసు సిబ్బంది అనుభవం మరింత పెరిగిందని అధికారులు తెలిపారు.
ఈ మాక్ డ్రిల్‌లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, ఎస్ఎం నవీద్, అశోక్ బాబు, రమేష్, రేవతి, ఆర్ఎస్ఐలు శివశంకర్, మద్దయ్య, కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లకుంట శివాలయం పునర్నిర్మాణానికి ఉదార విరాళాలు

గద్వాల నవంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణంలో నల్లకుంట శివాలయం పునర్నిర్మాణ పనుల సందర్భంగా గురువారం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పలువురు దాతలు పాల్గొని ఉదారంగా విరాళాలు అందించారు.గురువారం విరాళం ఇచ్చిన దాతలు:మాజీ మున్సిపల్ చైర్మన్ జి.వేణుగోపాల్ రూ.75,000 విరాళం అందించారు.అల్లపాడు శ్రీధర్ గౌడ్(పుల్లయ్య గౌడ్ కుమారుడు)రూ.25,000ను నగదు రూపంలో అందించారు.విరాళ సేకరణ కార్యక్రమంలో నల్లకుంట శివాలయం కమిటీ సభ్యులు,చైర్మన్ పులిపాటి వెంకటేష్(మాజీ కౌన్సిలర్)ఉపాధ్యక్షులు



గుమ్మడం గోపాల్,వెంకట్రాములు,కోశాధికారి శాసనూరు నాగరాజు శెట్టి,కార్యదర్శి కటిక బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.

## అపర తిరుపతి మల్దకల్ క్షేత్రం: శ్రీ విశ్వ వల్లభ తీర్థులు

మల్దకల్ నవంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్): ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అపర తిరుపతిగా విలసిల్లుతున్నదనీ శ్రీమన్ మధ్వాచార్య పూల మహాసంస్థానం సోది రాజ మఠాధితులు పరమ పూజ్య శ్రీ శ్రీ విశ్వ వల్లభ తీర్థులు అన్నారు.గురువారం మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన స్వామీజీకి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి అర్చకులు భక్తులు పూర్ణకుంభం స్వాగతం పలికారు.అనంతరం స్వామీజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామీజీ భక్తులకు అనుగ్రహం చేసి వారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు స్వామీజీని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు, మధుసూదనాచారి,రమేష్,అనిల్



పట్వారి,శ్రీకాంత్,బాబురావు,రవి,తదితరులు పాల్గొన్నారు.

## వివాహవేడుకలలో పాల్గొన్న అముదాలపాడు తండ్రీ కొడుకులు

మహబూబ్ నగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో) జిల్లా కేంద్రంలోని కోయిల్ కొండ ఎక్స్‌రోడ్ సమీపంలో ఉన్న కింగ్స్ ప్యాలస్ లో గురు వారం జరిగిన వివాహ వేడుకలలో అముదాలపాడు తండ్రీ కొడుకులు పాల్గొన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ అచ్చుగట్ల అంజయ్య కుమారుడి వివాహానికి పలువురు ప్రముఖులు హాజరై నూతన



వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) అముదాలపాడు జితేందర్ రెడ్డి, కొడుకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అముదాలపాడు మిథున్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారు వధూవరులకు ఆశీస్సులు అందించి సుఖసంతోషాలతో నిండిన దాంపత్య జీవితం సాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, అభిమానులు హాజరై ఆనందాన్ని పంచుకున్నారు. పెళ్లి సందర్భంగా అతిథులను ఆహ్వానించిన అచ్చుగట్ల అంజయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి**

**పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఏర్పాటను పరిశీలించిన కలెక్టర్**

నాగర్ కర్నూల్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన 151 సర్పంచులు, 1326 వార్డు మెంబర్ల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ బాదావత్ సంతోష్ తాదూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తాదూరు గ్రామ సర్పంచ్, 12 వార్డులకు సంబంధించిన రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో చేపడుతున్న నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఆరా తీసి, ఏర్పాట్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించాల్సిన గ్రామపంచాయతీ ల సర్పంచులు వార్డు సభ్యుల స్థానాలకు డిసెంబర్ 11న ఎన్నికలునిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. తాదూరు, తెలకపల్లి, కల్వకుర్తి, ఊరుకొండ, వెల్దండ, వంగూరు మండలాల్లని నామినేషన్ల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి అయ్యాయని వివరించారు.ఎన్నికల్లో పోటీ



చేసేందుకు అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయబడింది. నేటి ఉదయం 10:30 గంటల నుండి నవంబర్ 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని, పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ప్రతిపాదకుడి సాయం మరియు నిర్ణీత రుసుము చెల్లించి నామినేషన్ దాఖలు చేయాలని సూచించారు.నవంబర్ 30న స్క్రూటినీ నిర్వహించి సాయంత్రం 5 గంటలకు చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా ప్రకటించబడుతుందని నామినేషన్లు తిరస్కరణకు గురైన వారు, డిసెంబర్ 1వ తేదీ న ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లపై అప్పీల్ చేసుకోవడానికి అవకాశం కల్పించడం అయిందన్నారు.డిసెంబర్ 3వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుంది మరియు అదే రోజున పోటీదారుల తుది జాబితా విడుదల అవుతుంది. డిసెంబర్ 11న గ్రామపంచాయతీల మొదటి విడత ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00గంట వరకు



నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలులో ప్రకటించబడతాయని, అదే రోజు వార్డు సభ్యులందరూ అందుబాటులో ఉంటే ఉ పసర్పంచ్ ఎన్నికను నిర్వహించబడుతుందని, లేనిపక్షంలో మరుసటి రోజు నా ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.
గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కను స్వేచ్ఛగా నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు అశోక్, హర్షవర్ధన్, తాదూరు మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు ఉన్నారు

## రికార్డు లేని డీలర్లపై చర్యలు తప్పవు..

పరకాల ఏడిఏ జగదీశ్వర్ రెడ్డి.



**పరకాల, నవంబర్ 27, (ప్రజాజ్యోతి) :** గురువారం పరకాల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కొనిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల పట్టణ విత్తన మరియు ఎరువుల డీలర్ల షాపులను తనిఖీ నిర్వహించినారు. డీలర్లు అందరూ రికార్డులు సరిగా నిర్వహించాలని లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని హెచ్చరించినారు. రైతులందరూ విత్తనం, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరి రసీదు తీసుకోగలరని సూచించినారు. ఈ తనిఖీలలో పరకాల మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న జానపద కళలకు పునర్వైభవం

జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న



**హనుమకొండ నవంబర్ 27(ప్రజాజ్యోతి) :** జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో జానపద కళలపై అవగాహనసదస్సు. కనుమరుగవుతున్న జానపద కళలకు పునర్వైభవం తీసుకు రావాలని, అందుకు కళలపై విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అన్నారు. గురువారం వరంగల్ హంటర్ రోడ్లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో ఎం.ఏ తెలుగుకోర్సు విద్యార్థులకు జానపదకళలపై అవగాహనలో భాగంగా నదస్సు నిర్వహించారు. నదస్సులో హసన్ పర్తి మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ చిందు యక్షగాన కళాకారుడు, రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కార గ్రహీత గజవెల్లి ఏసోబు పాల్గొని చిందుయక్షగానం కళ ప్రాముఖ్యత, తన అనుభవాలను వివరించి, కీచకవధ, మాందాత చరిత్ర, మై రావణ, అల్లీరాణి చరిత్ర మొదలైన ఇతిహాసకథలపై రాగయుక్తంగా చిందులు వేస్తూ చిందుయక్షగాన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసోబు మాట్లాడుతూ జానపద గిరిజన పీఠం అనేక మంది జానపద కళాకారులను ప్రోత్స హిస్తున్నదని, కను మరుగవుతున్న చిందుయక్షగాన కళారంగానికి, కళాకారులకు కాపాడాలని, ప్రభుత్వం నుండి తగిన సహాయం అందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న మాట్లాడుతూ పీఠం ఎంతో మంది కళాకారులను ప్రోత్సహిస్తున్నదని, జానపద గిరిజన కళలను కాపాడడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం కళాకారుడు ఏసోబును పీఠాధిపతి సన్మానించారు. కార్యక్రమంలో పీఠం జూనియర్ అసిస్టెంట్ అమేర్ అలీఖాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవికుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, డాక్టర్ నోముల రాజు, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, సిబ్బంది సునంద, ఆంజనేయులు, అశోక్, సులోచన, పరిశోధక విద్యార్థులు సతీష్, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుషులు ముందుండి కుటుంబ నియంత్రణ పాటించాలి

– డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య



**హసన్‌పర్తి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతుల్లో పురుషుల భాగస్వామ్యం పెరగాలనే ఆకాంక్షతో హనుమకొండ జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ ఏ.అప్పయ్య పిలుపునిచ్చారు. నవంబర్ 21 నుండి డిసెంబర్ 4 వరకు జరుగుతున్న పురుషుల శాశ్వత కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలు సందర్భంగా ఎన్.ఎస్.వి. (కోత–కుట్టులేని శస్త్రచికిత్స) ఆపరేషన్ ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. హసన్‌పర్తి ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి, పలువురు పురుషులకు ఎన్.ఎస్.వి. శస్త్రచికిత్స నిర్వహించినట్టు ఆయన తెలిపారు. అలాగే తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన అంతర మోతాదు ఇంజక్షన్, కాపర్–టి, గర్భనిరోధక మాత్రలు, నిరోధ్ వంటి వాటి వినియోగంపై అర్హులైన దంపతులకు అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. ఈ శిబిరంలో ఎన్.ఎస్.వి. శస్త్రచికిత్సలను శస్త్రవైద్యుడు డాక్టర్ శ్రీ కృష్ణారావు నిర్వహించగా, మాతా%--%శిశు సంక్షేమ కార్యక్రమ అధికారి డాక్టర్ మంజుల, గణాంక అధికారి జీ. ప్రసన్నకుమార్, సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్








**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27, (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి పోటీచేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ ల స్వీకరణ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలు అయిన ఎల్కతుర్తి, దామెర, గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో క్లస్టర్ల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఎల్కతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం( క్లస్టర్) నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఎల్కతుర్తి, బావుపేట, ఆరెపల్లి గ్రామాలు, దామెర గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ నామినేషనన్ల స్వీకరణ కేంద్రం వద్ద దామెర, చింతలపల్లి, ఇందిరా నగర్ గ్రామాలు, గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నామినేషన్ స్వీకరణ కేంద్రం వద్ద గోపాల్ పూర్, కోతుల నడుమ, శాంతి నగర్, వల్బాపూర్ గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఎలక్షన్ నోటీస్, ఓటర్ల జాబితా, హెల్ప్ డెస్కును కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీ సీ నోడల్ ఆఫీసర్ ఆత్మారాం, జడ్పీ సీఈవో రవి, ఎల్కతుర్తి తహసిల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ నెల 27,28, 29 తేదీల్లో నామినేషన్లను స్వీకరిస్తారు. ఈనెల 29న నామినేషన్ల దాఖలుకు ఆఖరి గడువు. 30వ తేదీన నామినేషన్ల స్క్రూట్నీ, డిసెంబర్ మూడో తేదీన నామినేషన్ల ఉపసంహరణ, ఇదే రోజు పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా, డిసెంబర్ 11న ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు, డిసెంబర్ 11 తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు, సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికైన అభ్యర్థుల ప్రకటన ఉంటుంది. గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మీడియాతో కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో నేడు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో 210 గ్రామపంచాయతీలు, 1986 వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. మొదటి విడత మండలాల్లో క్లస్టర్ల వారిగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికలు జరగనున్న భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల్లో 24 క్లస్టర్లు ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 74 క్లస్టర్లు ఉన్నట్లు చెప్పారు. క్లస్టర్ల వారీగా నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎఫ్ ఎస్ టి బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో స్టాటిక్ సర్వేలెన్సు టీమ్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో ఎలాంటి రాజకీయ పార్టీల హోర్డింగ్ లు, బ్యానర్లు, గోడ ప్రతులు, రాతలు ఉండకూడదని, ప్రైవేట్ స్థలాల్లో ప్రభుత్వ అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు ఉండవని అన్నారు.

ఎన్నికల రోజునే వార్డు మెంబర్, సర్పంచుల ఓట్ల కౌంటింగ్ ఉంటుందని, కౌంటింగ్ తదుపరి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నిక తర్వాతి రోజు ఉంటుందన్నారు. 210 గ్రామపంచాయతీలలో 52 గ్రామపంచాయతీలను సమస్యాత్మక జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు అదనంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మైక్రో అబ్జర్వర్లను కూడా నియమించినట్లు తెలిపారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27, (ప్రజాజ్యోతి) :** తొలి దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం గురువారం నుండి ప్రారంభమవుతుండడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం ఎల్కతుర్తి మండలం, కేశవపూర్ గ్రామంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై సీపీ సంబంధించిన పోలీస్ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ సంబంధించి రెవెన్యూ, పోలీసు అధికారులు సిబ్బంది, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేయడంతో పాటు, స్వీకరణ కేంద్రాల్లో భద్రతాపరంగా పోలీసులు పగడ్బంది ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సిపి అధికారులు ఆదేశించారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డిసిపి కవిత, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్.ఐ ప్రవీణ్ కుమార్‌తో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు పూజాగది నిర్మాణానికి భూమి పూజ

పరిపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 27 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో రాముల వారి గుడిలో అయ్యప్ప స్వాముల వినతి మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు రూమ్ నిర్మాణం చేపడుతా అని హామీ ఇచ్చి, ఈ రోజు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను మొదలుపెట్టిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రూరల్ డిఈ దానయ్యను సన్మానించిన విద్యుత్ శాఖ ఉద్యోగులు




**రాయపర్తి నవంబర్ 27 ప్రజా జ్యోతి :** వరంగల్ రూరల్ డి ఈ దానయ్య ను గురువారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు (నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ)మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. కార్య క్రమంలో ఎస్సీ అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ బోల్లం రావిష్, కార్యదర్శి జెట్టి సురేందర్ వరంగల్ రూరల్ డివిజన్ ప్రెసిడెంట్ బడితేపురం వెంకన్న, సెక్రటరీ దామోదర్ ట్రెజరర్ దుబాసి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పంజా కృష్ణ, శ్రీరామ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికలకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలి

– వరంగల్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27,(ప్రజాజ్యోతి) :** త్వరలో జరగబోయే గ్రామ పంచాయితీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో పలు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలు సేకరించి, ఆ గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించాలని ఆదేశించారు. నామినేషన్ దశ నుంచి ఫలితాలు వెల్లడి అయ్యే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడినవారితో పాటు రౌడీషీటర్లు, అనుమానితులను బైండోవర్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నందున ఇతర జిల్లాల నుండి బలగాలు రాకపోవచ్చని, అందుబాటులో ఉన్న సిబ్బందితోనే బందోబస్తు చేపట్టాల్సి ఉంటుందని కమిషనర్ చెప్పారు. స్టేషన్ పరిధిలో ఉన్న లైసెన్సుదారులు తమ ఆయుధాలను సమీప పోలీస్ స్టేషన్‌లో జమా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి పెండింగులో ఉన్న కేసులు, నిందితుల అరెస్టులు, నేరాల నియంత్రణపై కూడా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## విద్యార్థులతో మాక్ పార్లమెంటు..

– రాజ్యాంగ చట్టాలపై, పార్లమెంట్‌పై విద్యార్థులకు అవగాహన






**పర్వతగిరి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాల యందు మాక్ పార్లమెంట్ 2025, 26 గా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె నవీన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొంటే రాజ్యాంగం,రాజ్యాంగ చట్టాలపై అవగాహన కలుగుతుందనీ, పార్లమెంట్ పై అవగాహన కలుగుతుందనీ చట్టాలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలుసుకుంటారని, దేశాభివృద్ధికి ప్రతి విద్యార్థి దేశం పట్ల, సమాజం పట్ల, పాఠశాల పట్ల తన యొక్క విధి నిర్వహణ తెలుసుకుంటారని తెలిపారు. పార్లమెంట్ అంటే ఏంది? పార్లమెంట్ ఏం చేస్తుంది? పార్లమెంట్లో బిల్లులు ఎట్ల ప్రవేశపెడతారు? పార్లమెంట్లో ఆ బిల్లులు ఎలా పాస్ అవుతాయి? ఎవరు ఆమోదిస్తారు? అనే వాటి గురించి విద్యార్థులకు అవగాహన కలుగుతుందని మంచి పౌరులుగా ఎదుగుతారని సాంఘిక శాస్త్ర బోధకుడు వెంకన్న మరియు ఉపాధ్యాయులు అన్నారు. స్పీకర్ గా: భూక్య హారిక, ప్రధానమంత్రిగా ప్రభాస్, ప్రతిపక్ష నేతగా ఎండి ఉజ్మా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణవేదన కార్యక్రమంకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

– చిన్నారులను ఆశీర్వదించిన – పుట్ట మధుకర్

– స్థానిక ఎన్నికలపై మండల నాయకులతో చర్చ



**పలిమెల నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామం లో సీనియర్ బిఆర్ఎస్ యూత్ నాయకులు మోతె రమేష్ శైలజ దంపతుల ముగ్గురు కూతుర్ల కర్ణవేధన కార్యక్రమంకు గురువారం రోజున మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌తో పాటు మండల నాయకులు హాజరయ్యారు. మండల టిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలి కిన అనంతరం కర్ణవేదన కార్యక్రమంలో భాగంగా వర్ధిని, వర్షిని, విజ్ఞశ్రీ లను ఆశీర్వదించిన కార్యక్రమంలో పాల్గొన్న బంధువులను, ప్రజలను అందరిని ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఒక్కసారిగా కర్ణావేదన కార్యక్రమ ప్రాంగణమంతా నాయకులతో, కార్యకర్తలతో కిక్కిరిసి పోవడం తో డీజే పాటలతో కొద్ది సేపు నాయకులతో ఉత్సహంగా ఉల్లాసంగా గడిపారు. నాయకులతో చర్చలో భాగంగా సర్పంచ్, వార్డ్ మెంబెర్ అభ్యర్థులను గురించడం తో పాటు స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలలో గెలిపించవలసిన బాధ్యత కార్యకర్తలదని అనడం తో కార్యకర్తలు ఉత్సహంతో నినాదాలు చేసి అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కు రాకేష్, మండల యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్, పంకెన గ్రామ శాఖ అధ్యక్షులు మోతె కిష్టయ్య, మహాదేవపూర్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, శంకర్, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యుడు పూజలు




**కాళేశ్వరం, నవంబర్ 27 ప్రజాజ్యోతి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని తెలంగాణా ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబాబు దర్శించుకున్నారు. ఆయన ప్రధాన రాజగోపురం వద్దకు రాగానే ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయం లోకి ఆహ్వానించారు. ఆలయంలో స్వామివారికి అభిషేక పూజలు చేశారు. అమ్మవారు దర్శనం అనంతరం ఆయనకు స్వామివారి శేష వస్త్రాలతో ఆలయ అధికారులు, అర్చకులు సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

– మల్లయ్యకు కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన– మాజీ ఎమ్మెల్యే

– మండలంలో ప్రారంభం అయిన పార్టీ చేరికలు



**పలిమెల నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముల్కల మల్లయ్యను గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆహ్వానించారు. మండలం లోని పంకెన గ్రామం లో స్థానిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముల్కల మల్లయ్య ను గ్రామం లోని ఒక కార్యక్రమానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ లకు ఆహ్వానించడం తో మండలం లో ఒక్కసారి గా రాజకీయవేడి అందుకున్నది. గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం పార్టీ లో అగౌరవం మరియు విభేదాల వలన బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగిందని తెలిపారు. మండలం లో స్థానిక ఎన్నికల వేళ పార్టీ లో చేరికలు ప్రారంభం అవడం విశేషం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్, వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు మోతే క్రిష్ణయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన





**మొగుళ్ళ పల్లి (నవంబర్ 27) ప్రజాజ్యోతి :** మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఇంచార్జి ప్రాధానోపాధ్యాయులు భాగ్య శ్రీ, ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో ప్రాథమిక వైద్యాధికారిణి నాగరాణి ఆదేశానుసారం డాక్టర్ వాణి, సిహెచ్ఓ రాజేంద్రప్రసాద్, యునాని డాక్టర్ రాఘవేందర్‌లచే గురువారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. మధ్యాహ్న భోజనం వంట చేసే కార్మికులను వంట ఎలా వండుతున్నారు ఏమేమి వండుతున్నారని పరిశీలించి తగు సూచనలు చేసి వ్యక్తి గత శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేందర్, అనిల్ కుమార్, ఏ వి ఎల్ కళ్యాణి, రాజు, లలిత, వైద్య సిబ్బంది బిక్షపతి,ఏఎన్ఎం శ్రీలత, చందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన శ్రవణ్ కుమార్



**మొగుళ్ళ పల్లి (నవంబర్ 27) ప్రజాజ్యోతి :** మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన మురహరి శ్రవణ్ కుమార్ జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలో మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గంద్ర సత్యనారాయణ రావు, కార్యదర్శి సంగి శరత్, సంయుక్త కార్యదర్శి పాడుగుల శివకుమార్ తెలిపారు. ఈ నెల జిల్లా కేంద్రంలో జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ క్రీడలో శ్రవణ్ కుమార్ మంచి ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఈనెల 28 నుండి 30 వరకు సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలో ప్రవీణ్ కుమార్ పాల్గొంటారని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



**తుంగతుర్తి, నవంబర్ 27,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి అధికారికంగా నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో చేరడంతో ఆ ప్రాంతాలు పండుగ వాతావరణం తలపించింది. పలువురు అభ్యర్థులు మొదటి రోజునే నామినేషన్లు దాఖలు చేశారు. రాబోయే రెండు రోజుల్లో ఇది మరింత ఉత్సాహంగా సాగనుందని అధికారులు అంచనా వేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నియమావళి ప్రకారం నామినేషన్లను స్వీకరిస్తున్నామని ఎంపీడీవో శేష్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు అవసరమైన పత్రాలు, అఫిడవిట్, ఫీజులు పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. ఎన్నికలలో నిష్పక్షపాతమైన వాతావరణం ఉండేలా పోలీసు అధికారులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు, స్థానిక నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### గ్రామపంచాయతీ సర్పంచ్
# పదవికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్

- నామినేషన్ దాఖలు చేసిన కొండగడుపుల నాగయ్య





**తుంగతుర్తి, నవంబర్ 27,(ప్రజా జ్యోతి)** తుంగతుర్తి మండలంలోని వెంపటి గ్రామంలో పంచాయతీ సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేయనున్న అభ్యర్థి కొండగడుపుల నాగయ్య గురువారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ మేరకు నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అభ్యర్థి తన అనుచరులు, గ్రామస్థులు, పార్టీ కార్యకర్తల భారీ ర్యాలీ పెద్ద ఎత్తున ఆకర్షణగా నిలిచింది. గులాబీ కండువాలు, పార్టీ జెండాలతో బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేస్తూ అలాగే అభ్యర్థికి మద్దతుగా ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ...ప్రజల విశ్వాసం, పార్టీ ఆశీస్సులతో ఈసారి గ్రామ అభివృద్ధికి కొత్త పుంతలు తొక్కుతాం అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నాయకత్వంలో పాలు%-%పంట%-%పథకాలు అనే లక్ష్యంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని తెలిపారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ గ్రామ ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీకి గెలుపు వరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాగయ్యకు రాజకీయ ఓనమాలు నేర్పిన కామ్రేడ్ దాయం విక్రం రెడ్డికి నివాళులర్పించి ఆయన చిత్రపటం వద్ద నామినేషన్ పత్రాలను ఉంచి ఆశీస్సులు తీసుకున్నారు.

# ఆలేరు మండలంలో పలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు








**ఆలేరు నవంబర్ 26( ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ధీరుపల్లి బాపిరెడ్డి, శరాజుపేట బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కాంతి మహేందర్, టంగుటూరు బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జూకంటి అనిల్, శ్రీనివాసపురం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వడ్ల శోభన్ బాబు, కొల్లూరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గంగరాజు మాధవి రామకృష్ణ, శ ర్బనాపురం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మొగులగాని నర్సింలు, తూర్పు గూడెం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తమ్మలి అరుణ ఆశయ,లను పార్టీ నాయకులు సమావేశం నిర్వహించి అభ్యర్థులుగా టిఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలో పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

### ఆలేరు మండలంలో
# పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు






**ఆలేరు నవంబర్ 26 (ప్రజా జ్యోతి )** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా దూసరి స్వప్న మురళీధర్, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, శరాజుపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంతి మధు ,లను పార్టీ నాయకులు గ్రామాలలో సమావేశం నిర్వహించి పార్టీ అభ్యర్థులుగా ప్రకటించారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు లాగా పనిచేసి తమ గెలుపుకు సహకరించాలని అభ్యర్థులు కోరారు.

### అంబేద్కర్ చౌరస్తాలో
# సూర్యకిరణ్ జన్మదిన వేడుకల సందడి

**మోత్కూర్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ తుంగతుర్తి శాసన సభ్యులు, మందుల సామేలు, తనయుడు, టీపీసీసీ నాయకులు, మందుల సూర్య కిరణ్, జన్మదినోత్సవాన్ని పట్టణ కాంగ్రెస్ కమిటీ ఘనంగా నిర్వహించింది. మోత్కూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి సూర్య కిరణ్, కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూర్య కిరణ్, పార్టీ పట్ల చూపుతున్న నిబద్ధత, యువతలో నింపుతున్న ఉత్సాహం, ప్రజా సమస్యలపై చూపుతున్న స్పందనలను అభినందించారు. కార్యకర్తలు మరింత ఉత్తేజంగా నినాదాలు చేస్తూ, పుట్టినరోజు వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి మానవ హక్కుల సమితి వినతి

- సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- సమాచార మానవహక్కులా సమితి సభ్యులు




**నాగార్జునసాగర్ నవంబర్ 27 ప్రజా జ్యోతి** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలంటూ సమాచారహక్కు మానవహక్కు లా సమితి సభ్యులు నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. సమాచారహక్కు మానవహక్కు లా సమితి రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కల శివశంకరా చారి మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా కోతుల బెడద అధికమైందని,కోతుల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారని నందికొండ మున్సిపాలిటీ లో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను వెంటనే వినియోగం లోకి,తీసుకురావాలని, మూలనపడ్డ చెత్త సేకరణ వాహనాలను తక్షణమే వినియోగం లోకి,తీసుకురావాలని, పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన ఐదు నెలల జీతభత్యాలను సైతం త్వరితగతిన అందించాలని తమ సంస్థ తరఫున నందికొండ మున్సిపల్ కమిషనర్ చింత వేణుకు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి కోతుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తామని,మున్సిపల్ ఆఫీస్ లో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను సైతం త్వరితగతిన అందుబాటులోకి తెస్తామని,చెత్త సేకరణ వాహనాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు అందవలసిన ఐదు నెలల జీతాల విషయమై స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డికి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశామని ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి కార్మికులకు జీతాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు మానవ హక్కు ల సమితి రాష్ట్ర కోశాధికారి జి శివశంకరాచారి, దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జి బద్రి తదితరులు పాల్గొన్నారు.

# రూపాయి ఇస్తేనే లారీ వస్తదట

- ధాన్యం కొనుగోలు చేయండి సారు
- 15 రోజులైనా వడ్లు తీసుకోవడం లేదు
- పైసలు ఇవ్వకుంటే కొనుగోలు చెయ్యం
- ఐకెపి కేంద్రం వద్ద మంచినీళ్లు కరువు
- మ్యాచర్ మిషన్ ఎక్కువగా చూపిస్తుంది









**ఆలేరు నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** ఆరు కాలం కష్టం చేసి వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే రైతులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శరాజిపేట గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి నెలరోజులు అవుతున్నప్పటికీ దాన్ని మాత్రం కొనుగోలు చేయడం లేదు అధికారులు చుట్టూ చూపుగా వచ్చి పోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజులకు ఒకసారి వ్యవసాయ గ్రామ విస్తరణ అధికారి వచ్చి మ్యాచర్ చూసి రావడంలేదని వదిలేసి వెళుతున్నారు. పది రోజుల నుండి రోజు విపరీతంగా ఎండలు కొడుతున్నప్పటికీ వడ్లు ఎండబోసి మిషన్ ద్వారా పట్టినప్పటికీ మ్యాచర్ ఎక్కువగా చూపించడం మిషన్ పనిచేయడం లేదని ఎన్నోసార్లు రైతులు అందరు కలిసి అధికారులకు చెప్పిన మిషన్ పనిచేస్తుందని మీరే వడ్లు పచ్చిగా ఉండేటట్లు చేస్తున్నారని రైతుల మీద మండిపడుతున్నారు. 15 రోజుల నుండి సన్న ధాన్యం ఎండబోసి మ్యాచర్ తీయమని చెప్పితే నాలుగు రోజుల నుండి అధికారులు రాకపోవడంతో ఒక్క దగ్గరగా కుప్ప పోయడంతో మళ్లీ ఎండ పోయవలసిన పరిస్థితి నెలకొంది. తీరా ధాన్యం కొనుగోలు చేసి బస్తాలు నింపి లారీలకు ఎక్కించేందుకు లారీల కురద ఉందని అందుకు బస్తకు ఒక రూపాయి చొప్పున ఇవ్వాలని చెప్పడంతో రైతులు ఎందుకు ఇవ్వాలి బస్తకు రూపాయి అని ప్రశ్నించగా లారీలు రావు అని ముక్కు సూటిగా రైతులకు అధికారులు చెబుతున్నారు. వడ్లు ఆరబోయాలంటే ఒక కూలి మనిషికి 500 రూపాయలు 15 రోజులకు 7500 రూపాయలు కట్టవలసిన పరిస్థితి ఉంది. ఈ కొనుగోలు కేంద్రం మహిళా సంఘాలకు అప్పగించడంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేయడం దృష్టిలో ఉంచుకొని అక్కడ ఉండే లీడర్లు చీరలు ఇవ్వడానికి వెళ్తున్నారే తప్ప రైతుల బాధలు అర్థం చేసుకోవడం లేదు. 15 రోజులు ధాన్యం దగ్గర కాపు కాస్తున్న ఎండలు విపరీతంగా కొడుతున్న తాగడానికి మంచినీళ్లు కూడా లేకపోవడం బాధాకరం ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉప్పు రేణుక శరాజిపేట రైతు**

వారం రోజులుగా ధాన్యం కుప్పల చుట్టు తిరుగుతున్న అధికారులు మాత్రం కొనుగోలు కేంద్రం వద్దకు రాకపోవడం ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల అధికారులను రైతులు ఏమిటని ప్రశ్నిస్తే లారీల కొరత ఉంది పది రోజులు ఆగండి అప్పుడు పంపిస్తాం ఇప్పుడు మీరు ఎక్కడికైనా వెళ్తున్నారా ఇక్కడే ఉండండి అని సమాధానం చెబుతున్నారు. ధాన్యం కోయడానికి చాలా బాధగా వడ్లు అమ్ముదామంటే హరిగోశ పడుతున్నాము గన్ని బ్యాగుల కొరత కూడా ఉంది కొనుగోలు కేంద్రం వద్దకు అధికారుల రావడానికి ముఖం చాటేస్తున్నారు.

**అధికారులు సమయపాలన పాటించడం లేదు**
**మొరిగాడి నర్సింలు శారాజిపేట రైతు.**

అధికారులు రాత్రిపూట వచ్చి చూసుకొని వెళ్తున్నారు అందరూ చూడడానికి మాత్రం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చి మ్యాచర్ వస్తలేదని చెబుతున్నారు. నాలుగు రోజులు ధాన్యం ఆరబెట్టాను మ్యాచర్ చూస్తే ఎక్కువగా చూపిస్తుంది. మిషన్ ప్రాబ్లం గా ఉండడంతో మ్యాచర్ ఎక్కువ చూపిస్తుంది. ఈ విషయంపై ఆరా తీస్తే అధికారులు దురుసుగా మాట్లాడుతున్నారు. మ్యాచర్ 22 వస్తే కొందరి కొందరివి తీసుకుంటారు. కొందరివి తీసుకుంట లేరు మొఖం చూసి బొట్టు పెడుతున్నట్టు అనిపిస్తుంది. అధికారులు వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**కొనుగోలు కేంద్రంలో నీళ్లు కరువు**
**చంద్రకళ శారాజిపేట రైతు**

కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెలరోజులవుతున్నప్పటికీ రైతులకు మాత్రం మంచినీళ్లు కరుగున్నాయి. ఏమిటి అని అధికారులను అడిగితే ఇంటి దగ్గర నుండి మంచి నీళ్లు తెచ్చుకోవాలి. అని అధికారులు సమాధానం చెబుతున్నారు. లారీల కొరత ఉంది బస్తకు ఒక రూపాయి అదనంగా ఇస్తే లారీలు వస్తాయి లేకుంటే రావు కొన్ని రోజులు సమయం పడుతుంది అని సమాధానం చెబుతున్నారు. ఇప్పటికైనా లారీల కొడత లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు

# ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి




**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):** జరుగబోయే సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి కోరారు. పోచంపల్లి మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం పోరాడుతున్నదని, తమ ప్రతినిధులు అవినీతి లేకుండా గ్రామాల అభివృద్ధికి పనిచేశారని పేర్కొన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, అమలుకాని హామీలకు ప్రజలు లోనుకాకుండా ప్రజా ఉద్యమాల నుంచి వచ్చిన అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు గూడూరు అంజిరెడ్డి, ప్రసాద్, విష్ణు, మధు, జ్యోతి, జంగయ్య, కృష్ణారెడ్డి, బిక్షపతి, సామజంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి
# దేవాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నార్కట్ పల్లి, నవంబర్ 27 ( ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని నీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రముఖ వ్యాపారవేత్త యాద వెంకన్న సునిత దంపతుల ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట, మరియు చుట్టూ ప్రహరీ గోడ అభివృద్ధి పనులకు వారి కుమారుడు సచిన్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ... దేవాలయ అభివృద్ధికి సహకరించిన యాద వెంకన్న సునీత దంపతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పసునూరి దయాకర్, రమేష్, శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, కోటయ్య, అమరవాది రాములు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు
# జాని పరామర్శించిన రేగటే మల్లికార్జున్ రెడ్డి



**నార్కట్‌పల్లి, నవంబర్ 27 ( ప్రజా జ్యోతి ):** ప్రమాదవశాత్తు మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు జానీ ప్రమాదవశాత్తు జారిపడి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగటి మల్లికార్జున్రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట చిట్యాల రవిచంద్ర, వడ్డేపల్లి నాగరాజు, రవి, మంద రవి, పాల్గొన్నారు.

### ఆర్థిక సహాయం
# చేసిన సాగర్ ఆసుపత్రి సిబ్బంది



**నాగార్జునసాగర్,దనవంబర్,27 ప్రజా జ్యోతి** నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో పేషంట్ కేర్ గా విధులు నిర్వహిస్తున్న సతీష్ ఇటీవల కాలంలో అనారోగంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆసుపత్రి సిబ్బంది ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సతీష్ కూతురు పేరు మీద 50 వేల రూపాయలు,కొడుకు పేరు మీద 15 వేల రూపాయలు మొత్తం 65 వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి సతీష్ భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ భాను ప్రసాద్,డాక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు

### కాంగ్రెస్ పార్టీ వెంపటి గ్రామ సర్పంచ్
# అభ్యర్థిగా కొండగడుపుల పుల్లయ్య



**తుంగతుర్తి మండలం, నవంబర్ 27,(ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా, ప్రజల ఆశయాలను నెరవేర్చే సంకల్పంతో పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొండగడుపుల పుల్లయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వెంపటి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సమస్యలు, నీటి సౌకర్యం, రోడ్లు, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు, వృద్ధుల సంక్షేమం%ా% వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఎన్నికలు రాజకీయాల కోసం కాదు%ా% సేవ కోసం. నమ్మకం, నిజాయితీ, అభివృద్ధి మా ఆయుధాలు. ప్రజలు ఆశించిన గ్రామాన్ని నిర్మించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు.

# సిరికొండలో పంచాయతీ అభ్యర్థులకు కీలక సూచనలు

– కొత్త అకౌంట్ తప్పనిసరి, ఖర్చులకు కఠిన పరిమితులు: ఎంపీడీవో మనోహర్ రెడ్డి స్పష్టం



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 27 (ప్రజా జ్యోతి)** రాబోయే సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సిరికొండ మండల ఎంపీడీవో కె. ఆర్. మనోహర్ రెడ్డి అభ్యర్థులకు కీలక సూచనలు గురువారం జారీ చేశారు. అభ్యర్థుల నామినేషన్ దాఖలు నుండి ఎన్నికల ఖర్చుల సమర్పణ వరకు అనుసరించాల్సిన ప్రతీ చర్యను స్పష్టంగా వివరించారు. ఎన్నికల సమయాల్లో గందరగోళాలు, విమర్శలు, నిబంధనల ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు హెచ్చరికతోనే నియమాలను వెల్లడించడం విశేషం.

**నామినేషన్‌కు అవసరమైన పత్రాలు తప్పనిసరి**

ఎంపీడీవో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ: "ప్రతి అభ్యర్థి తమ నామినేషన్ పత్రంతో పాటు ఓటర్ ఐడి, క్యాస్ట్ సర్టిఫికేట్, కొత్త బ్యాంక్ అకౌంట్ నెంబర్ జిరాక్స్ సమర్పించాలి. ఇవేమైనా లేకుంటే నామినేషన్ చెల్లదు" అని స్పష్టం చేశారు. ముఖ్యంగా కొత్త బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి అని, ఎన్నికల ఖర్చులన్నీ ఈ కొత్తగా తెరిచిన అకౌంట్ నుంచే జరగాలని నిబంధన ఉందని చెప్పారు. పోస్ట్ ఆఫీస్, ఎండీసీసీ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, గ్రామీణ బ్యాంకులు వంటి ఏ బ్యాంకులోనైనా ఖాతా తెరవొచ్చని తెలిపారు.

**కుటుంబ సభ్యుల పేరిట అకౌంట్ ఓపెన్ చేయడం నేరమే**

ఎంపీడీవో చెప్పిన ముఖ్యమైన అంశం ఇదే 'ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ఫ్యామిలీ మెంబర్స్ పేరుతో లేదా ఇతరుల పేరుతో అకౌంట్ తెరిస్తే అది ప్రత్యక్షంగా ఎన్నికల నిబంధనల ఉల్లంఘన. ఖర్చును గోప్యంగా మార్చే ప్రయత్నంగా చూస్తారు. అలాంటి నామినేషన్లు రద్దయ్యే అవకాశమూ ఉంది" అని హెచ్చరించారు. ఎన్నికల ఏజెంట్‌కు ప్రత్యేక అవకాశం పోటీదారు తన ఎన్నికల ఏజెంట్‌తో కలిసి జాయింట్ అకౌంట్ తెరవచ్చు. కానీ ఏజెంట్ పేరు మీద ఒక్కరే బ్యాంక్ అకౌంట్ తెరవడాన్ని పూర్తిగా నిషేధించారు. ఎన్నికల ఖర్చులు %-% అధికంగా చేస్తే నేరమే ఎన్నికల సమయంలో భారీగా డబ్బు వెచ్చించి ప్రజలను ప్రభావితం చేసే దోపిడీ రాజకీయాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వము ఖర్చులపైనా పరిమితులు విధించింది. ఇవే ఎంపీడీవో వివరాలు: జనాభా 5,వేల పైబడిన గ్రామాలు సర్పంచ్ అభ్యర్థి: 2, లక్షల 50,వేల రూపాయలు,వార్డు మెంబర్: 50, వేల రూపాయలు ఖర్చు చేయవచ్చు.జనాభా 5, వేల లోపు గ్రామాలు సర్పంచ్ అభ్యర్థి: 1, లక్ష 50, వేల రూపాయలు వార్డు మెంబర్: 30, వేల రూపాయలు ఖర్చు చేయవచ్చు. "ఈ గరిష్ట పరిమితికి మించి అభ్యర్థి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకూడదు. ఎవరు ఎంత ఖర్చు చేశారో ఎన్నికల తర్వాత మండల కార్యాలయం ఖచ్చితంగా పరిశీలిస్తుంది" అని ఎంపీడీవో అన్నారు.

**ఎన్నికల తర్వాత 45 రోజుల్లో ఖర్చుల వివరాలు సమర్పణ తప్పనిసరి**

ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజుతో 45 రోజుల్లో ఖర్చుల వివరాలు బిల్లులు,వాటి లెక్కల పట్టిక బ్యాంక్ స్టేట్‌మెంట్, అన్నీ మండల కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. "గుర్తు పెట్టుకోండి. ఖర్చుల వివరాలు సమర్పించని అభ్యర్థిపై చట్టపరమైన చర్యలు తప్పవు" అని ఎంపీడీవో మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు.

**ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా ఉండాలి – ఎంపీడీవో సందేశం**

మనోహర్ రెడ్డి మాట్లాడుతూ"ఎన్నికలు కేవలం ఓటు పోటీలే కాదు%ౌ% ప్రజాస్వామ్య పండుగ. అభ్యర్థులు నిబంధనలు పాటిస్తేనే ప్రజలకు మంచి సందేశం వెళుతుంది. అక్రమాలు, అధిక ఖర్చులు, కుటుంబ సభ్యుల అకౌంట్లుఇవి అన్నీ పూర్తిగా నిషేధితం. ప్రతి అభ్యర్థి చట్టాన్ని కాపాడాలి" అని సూచించారు.

**సిరికొండ మండలంలో ఎన్నికల వాతావరణం**

గ్రామాల్లో ఇప్పటికే నాయకులు, అభ్యర్థుల సందర్శనలు, వ్యూహాలు వేగం పెంచుకున్నాయి. ప్రజలు కూడా అభ్యర్థులపై తమ అభిప్రాయాలను చర్చించుకుంటూ ఎన్నికల జోరు మొదలైనట్లు కనిపిస్తోంది.

# బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్‌లో భారీ స్వాగతం

– రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సాక్షిగా పెద్ద ఎత్తున చేరికలు







**నిజామాబాద్ రూరల్: నవంబర్, 27 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన కీలక గ్రామ నాయకులు, ప్రభావశీల కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరారు. రెండు పార్టీలకు గ్రామ స్థాయిలో పునాదుల్లాంటి నాయకులు కాంగ్రెస్‌లో చేరడంతో మండల వ్యాప్తంగా రాజకీయ చర్చలకు ఇది కేంద్ర బిందువైంది. చిన్న వాల్గోట్%-% గడ్కోల్ నుంచి ప్రధాన నాయకుల చేరిక. ఈ చేరికల్లో ముఖ్యంగా: చిన్న వాల్గోట్ నుంచి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్,మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్,సంతోష్,చిన్న గణేష్, దాసు,వీడికే చైర్మన్ గంగారెడ్డి,భాస్కర్ రెడ్డి, రాజారెడ్డి,రమణ గౌడ్, బుర్రయ్య,గంగారెడ్డి, పొగిరి స్వామి,హరిదాస్ తదితరులు కాంగ్రెస్ గూటిలోకి చేరారు. గడ్కోల్ నుంచి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగారెడ్డి,బిజెపి సిరికొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్ర శంకర్, జ్ఞానేందర్, భరత్, రఘు, అజయ్, రంజిత్, తదితరులు కూడా కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానం పొందారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్వయంగా ఈ నాయకులందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు."కాంగ్రెస్ అభివృద్ధి పనులు చూసి ప్రజలు, నాయకులు భారీగా చేరుతున్నారు" ు ఎమ్మెల్యే భూపతిరెడ్డి చేరికల అనంతరం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ"కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజాకేంద్రీకృత పాలన చూసి అన్ని పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. గ్రామ స్థాయి నాయకుల ఈ చేరికలు పార్టీ పటిష్టతను మరింతగా పెంచుతాయి" అని అన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న పారదర్శక సేవలు కాంగ్రెసుపై ప్రజల నమ్మకాన్ని పెంచుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతల సమక్షంలో ఘన స్వాగతంఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులుడిసిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి,సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి, డిసిసిసి కార్యదర్శి గొల్ల ఎర్రన్న,చిన్న వాల్గోట్ గ్రామ శాఖ అధ్యక్షుడు రోండ్ల గోవర్ధన్,కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చేరిన నాయకులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు పనిచేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండే నేతృత్వం కాంగ్రెసుదేనని విశ్వాసం వ్యక్తం చేశారు. మండలంలో కాంగ్రెస్ బలం మరింత పెరిగింది సిరికొండ మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఈ చేరికలు బలాన్ని చేకూర్చాయని స్థానిక రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముందుకొనున్న పంచాయతీ ఎన్నికలకు ఇది కాంగ్రెస్‌కు మానసికంగా పెద్ద బూస్టర్‌గా భావిస్తున్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

– ఆశిష్ సాంగ్వాన్






**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 27. (ప్రజాజ్యోతి)** మాచారెడ్డి మండలం, సోమవారం పేట్ గ్రామ పంచాయితీ పరిధి లోని నెమలి గుట్ట తాండాలో వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో వరి స్వీకరణ విధానం, తూకాల యంత్రాలు, నిల్వ సౌకర్యాలు, రైతులకు అందిస్తున్న సేవలు, బిల్లుల జారీ, లోడింగ్ వంటి అంశాలను సమీక్షించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతుల సమస్యలను కలెక్టర్ నేరుగా తెలుసుకొని, వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరి కొనుగోలు కేంద్రాల పనితీరుపై నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. తనిఖీలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సురేందర్, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, డీఎమ్ శ్రీకాంత్, తహసిల్దార్ సరళ, ఎంపీడీవో శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత

– జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 27. (ప్రజాజ్యోతి)** మాచారెడ్డి మండలం సోమార్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ ఆవరణలో ఎక్కడా చెత్త కనిపించకుండా శుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. తరువాత పదవ తరగతి క్లాస్‌రూమ్ కి వెళ్లి విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపిన కలెక్టర్ పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరగాలంటే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలని, టీచర్లు అందిస్తున్న మార్గదర్శకాలను పూర్తిగా వినియోగించుకోవాలని ప్రోత్సహించారు.

విద్యార్థుల విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరచడానికి వారికి నోట్‌బుక్స్ ను స్వయంగా విద్యార్థులకు అందించి, పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. తదుపరి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్ తమకు ఇష్టమైన సబ్జెక్ట్ ఏమిటి? ఎందుకు ఇష్టం? అని అడిగి, విద్యార్థులు చెప్పిన విషయాలను ఆసక్తిగా విన్నారు. ఆ సబ్జెక్ట్ గురించి విద్యార్థుల మాటల్లో వచ్చిన వివరాలను విని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల అధ్యయన ఆసక్తిని అభినందించి ప్రతీ విద్యార్థికి నోట్‌బుక్స్ ను స్వయంగా అందజేశారు. మెనూ ప్రకారం భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను పకడ్బందీగా నిర్వహించాలని, ఫలితాలు మెరుగుపడేల కృషి చేయాలని తెలిపారు. తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తహసిల్దార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆకస్మిక పరిశీలన

– స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా జిల్లాలో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు


– జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 27. (ప్రజాజ్యోతి)** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల దృష్ట్యా రామారెడ్డి మండలంలోని రామారెడ్డి, పోసానిపేట్ గ్రామపంచాయతీలు మరియు మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచారెడ్డి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ మరియు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడి,ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరుగేలా పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికలలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు. ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు." అని స్పష్టం చేశారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పేట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆకస్మిక పరిశీలనలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, సంబంధిత ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో దుప్ సింగ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శ



**గాంధారి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఆర్‌టిఒ అధికారిగా పనిచేస్తున్న కేతావత్ దూప్ సింగ్ తండ్రి కేతావత్ గోవింద్ అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బాధితులకు మనోధైర్యం నింపారు. దీంతో పాటు మృతుని సేవలను స్మరించుకుంటూ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు, మాజీ ఎంపిపి రాదా బలరాం, మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్పల్లి ఎరువుల కేంద్రాన్ని పరిశీలించిన ఏవో వెంకటేష్





**ధర్పల్లి: నవంబర్ 27 ( ప్రజా జ్యోతి)** ధర్పల్లి వ్యవసాయ అధికారి వెంకటేష్ గురువారం మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని పరిశీలించారు రైతులు వరి నాట్లు ప్రారంభించిన సందర్భంలో కావాల్సిన ఎరువుల స్టాకును తనిఖీ చేశారు రికార్డుల ప్రకారం దుకాణంలో 1465 ఎరువుల బస్తాలు ఉన్నట్టు ఆయన తెలిపారు మండలంలో 10 ఎరువుల దుకాణాలను ఉన్నట్టుగా ఆయన పేర్కొన్నారు రైతులు జింకులోప నివారణ కొరకు ఒక ఎకరానికి 20 కిలోల జింక్ సల్ఫేట్ ను వేసుకోవాలని ఆయన సూచించారు

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షలో ఇద్దరూ డిబార్

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ- సీ బీ సీ ఎస్- ఒకటవ,మూడవ,ఐదవ, సెమిస్టర్ (రెగ్యులర్) మరియు రెండవ, నాల్గవ, ఆరవ, సెమిస్టర్ (2021, 2022, 2023, 2024, 2025 బ్యాచ్‌ల) బ్యాక్ లాగ్ థియరీ పరీక్షలు ఉమ్మడి జిల్లా వ్యాపితంగా 30 సెంటర్లలో జరుగుచున్నవి. ఏడవ రోజు ఉదయం జరిగిన పరీక్షలకు 5974 మంది విద్యార్థులు ఉండగా 5674 మంది విద్యార్థులు హాజరు అయ్యారు 299 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 5589 మంది విద్యార్థులు ఉండగా 5117 మంది విద్యార్థులు హాజరు కాగా 471 మంది విద్యార్థులుగైరాజరయ్యారు. మంజీరా డిగ్రీ కాలేజీ కామారెడ్డి లో ఒకరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బోధన్ లో ఒకరు డిబార్ అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ తెలిపారు.

## కొండాపూర్ శివారులో బైక్‌లు ఢీకొని వ్యక్తి మృతి



**రాజంపేట నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం కొండాపూర్ గ్రామ శివారులో గురువారం రాత్రి జరిగిన దారుణ రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారయిగుడి తండాకు చెందిన మెగావత్ ఫన్నీ (40) ఎల్లారెడ్డిపల్లి నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా, కొండాపూర్ వద్ద ఎదురుగా వచ్చిన పల్సర్ బైక్ అతివేగంగా, అజాగ్రత్తగా ఫన్నీ బైక్‌ను ఢీకొట్టింది. ఘటనా స్థలంలోనే ఫన్నీ తీవ్రంగా గాయపడి, స్థానికుల సహాయంతో వెంటనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ఆయనను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై మృతుని భార్య సౌమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతోందని రాజంపేట ఎస్సై రాజు తెలిపారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

– తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తానని చెప్పి మోసం చేస్తున్నారని, ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు నెరవేర్చాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతి జనం బాటలో భాగంగా బాన్సువాడ మండలం కొయ్య గుట్ట అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు.



అనంతరం కొయ్యగుట్ట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సందర్శించి విద్యార్థినిలతో ముచ్చటించారు. ఉద్యమకారులకు పింఛన్, గుర్తింపు కార్డులు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వకపోతే మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల చందూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థి మృతి పట్ల ప్రభుత్వం పారదర్శకంగా విచారణ చేపట్టాలని కోరారు.

# సుస్థిర వ్యవసాయానికి ఆయిల్ పామ్ సాగే మార్గం

## – వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్



వెల్దుర్తి ప్రజాజ్యోతి నవంబర్ 27 వెల్దుర్తి మండలంలో గంధం పోచమ్మ క్షేత్రంలో వ్యవసాయ విస్తరణఅధికారి మజీద్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ విస్తరణఅధికారి మజీద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ సాగుకు సబ్సిడీ అందిస్తుందన్నారని, ఈ తోటకి చీడపీడల బెడద తక్కువగా ఉంటుందన్నారు. 30 ఏళ్ల వరకు ఆదాయం లభిస్తుందని, బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకోవడం వల్ల పంట కొనుగోలుకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటలు వేసుకొని కూడా ఆదాయం పొందవచ్చు అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్ సిస్టం కు 100% సబ్సిడీ కాగా బీసీలకు 90%, ఇతరులకు 80% రాయితీ లభిస్తుందన్నారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు కావున మండలంలోని ఆసక్తిగల రైతులు మరిన్ని విషయాల కొరకు 89777 92511సంప్రదించలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరియు లీవ్ ఫామ్ కంపెనీ ఆఫీసర్ నిశాంత్ మరియు గ్రామ రైతులు వెన్నవరం మోహన్ రెడ్డి, చిత్తరంజన్ దాస్ పాల్గొన్నారు.

# అంక్షా రెడ్డికి ఘన సన్మానం- పార్టీ వర్గాల్లో హర్షం


## – అంక్షా రెడ్డి మహిళా శక్తిగా మరింత ఎదగాలనే ఆకాంక్ష
## – మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్



తూప్రాన్ ప్రజా జ్యోతి నవంబర్ 27 సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన అంక్షా రెడ్డిని, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన భాగ్యరాజ్ హిళల నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, ఆ దిశగా అంక్షా రెడ్డి వంటి ధైర్యవంతంగా, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసే నాయకులు పార్టీకి బలం చేకూరుస్తారని పేర్కొన్నారు. అంక్షా రెడ్డి మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనమని, ఆమె కొత్త పదవిలో ప్రజలకు మరింత చేరువవుతూ సేవలను విస్తరించాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, నాచారం గుట్ట చైర్మన్ రవీందర్ గుప్తా, బాలేష్ గుప్తా, సి.ఆర్. జానకిరాములు, ఆశాజ్యోతి మల్లేశం, సిద్ధిరాములు, లంబు వెంకటేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు

## – పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం
## – చైర్మన్ సన్మానించిన పలువురు బీఆర్ఎస్ నాయకులు



రామాయంపేట ప్రజా జ్యోతి నవంబర్ 27 ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ బాదే చంద్రం స్పష్టం చేశారు. పీఏసీఎస్ చైర్మన్‌గా ఆయన తిరిగి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రం మాట్లాడుతూ, రామాయంపేట పీఏసీఎస్ పాలకవర్గం పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించకపోవడంతో, తాము హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. పాలకవర్గం పదవీ కాలాన్ని పొడిగించాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, దీంతో తనతో పాటు పాలకవర్గం సభ్యులు ఈ నెల 19న తిరిగి బాధ్యతలు స్వీకరించినట్లు వివరించారు. ఇప్పటివరకు 1,20,000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 60,000 క్వింటాళ్లు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తమ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు నరేందర్, నగేష్, వెంకట్ గౌడ్ తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

## – జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



హత్నూర ప్రజా జ్యోతి. నవంబర్ 27. స్థానిక సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని సంగారెడ్డిజిల్లా ఎస్పీ పరితోష్ పంక జ్ గురువారం నాడు మండల కేంద్రమైన హత్నూర పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడారు. గ్రామాలలో ఎన్నికలు సజావుగా జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఎలాంటి ఆవంచనీయ సంఘటన జరగకుండా గ్రామాలలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పిలుపునిచ్చారు. వేరే ప్రాంతాల నుండి ఎన్నికలో రిగ్గింగ్ పాల్పడితే తప్పవనిఆయన హెచ్చరించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధికారులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాలలోనామినేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఏదైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్ రెడ్డి. బొల్లారం సిఐ రమణారెడ్డి. హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వివాహ వేడుకల్లో

# మాజీ ఎమ్మెల్యే బుపాల్ రెడ్డి



నారాయణఖేడ్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలోని కరస్ గుత్తి గ్రామానికి చెందిన రామ్ గొండ కూతురి వివాహము, డవ్వూర్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ పాటిల్ కూతురి వివాహము, గోప్య నాయక్ తండాకు చెందిన గోవింద్ కూతురి వివాహము, మరియు ఉట్పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి గుండమ్మ గుండప్ప కుమారుడు కుమ్మరి విజయ్ కుమార్ వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచులు సుభాష్ పటేల్, జనార్ధన్ రెడ్డి, ఉపసర్పంచులు శివరాజ్, రామచందర్ పటేల్, నాయకులు మారుతి, సంజీవ్ కుమార్, విట్టల్ రెడ్డి, సంగప్ప, భీమన్న, దత్తు, హనుమారెడ్డి, సంజీవరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి, అంజుగౌండ, కార్తీక్, రాజు, నందు, నాగప్ప, డాక్టర్ విటల్, శ్రీకృష్ణారెడ్డి, మారుతి రెడ్డి, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కోనాపూర్ సొసైటీలో ఆర్థిక కుంభకోణంపై దర్యాప్తు చేయాలి

## – టీపీసీసీ అధికారప్రతినిధి పల్లె రామచంద్రన్ గౌడ్



ప్రజాజ్యోతి రామాయంపేట నవంబర్ 27 కోనాపూర్ సహకార సొసైటీలో భారీ ఆర్థిక అవకతవకలకు గురైన , రూ.1 కోటి 65 లక్షల రూపాయలను అధికారులు త్వరగా రికవరీ చేయాలని ఈ అంశంపై సొసైటీ డైరెక్టర్లు నందు మైపాల్ రెడ్డి, మామిడి సిద్ధరాములు, అలాగే కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్,కోరారు. సభ్యుల చెమటచిందించిన ధనాన్ని ఇలా దోపిడీ చేయడం అత్యంత భయంకరమని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్వినియోగం జరిగిన మొత్తం రూపాయలను వెంటనే% త్వరగా% రికవరీ చేయాల్సిందిగా ఉన్నతాధికారులను వారు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్ కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజల నిధులను లూటీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని హెచ్చరించారు. డిఫాల్టర్లపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. సొసైటీ నిధుల దుర్వినియోగం దేశ చట్టం ఎదుట ఘోర నేరమని దుర్వినియోగం చేసిన మొత్తం మొత్తాన్ని తక్షణమే సొసైటీ ఖాతాలో జమ చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. కోనాపూర్ సహకార సొసైటీలో భారీ ఆర్థిక అవకతవకలకు గురైన , రూ.1 కోటి 65 లక్షల రూపాయలను అధికారులు త్వరగా రికవరీ చేయాలని ఈ అంశంపై సొసైటీ డైరెక్టర్లు నందు మైపాల్ రెడ్డి, మామిడి సిద్ధరాములు, అలాగే కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్,కోరారు. సభ్యుల చెమటచిందించిన ధనాన్ని ఇలా దోపిడీ చేయడం అత్యంత భయంకరమని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్వినియోగం జరిగిన మొత్తం రూపాయలను వెంటనే% త్వరగా% రికవరీ చేయాల్సిందిగా ఉన్నతాధికారులను వారు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్ కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజల నిధులను లూటీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని హెచ్చరించారు. డిఫాల్టర్లపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. సొసైటీ నిధుల దుర్వినియోగం దేశ చట్టం ఎదుట ఘోర నేరమని దుర్వినియోగం చేసిన మొత్తం మొత్తాన్ని తక్షణమే సొసైటీ ఖాతాలో జమ చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

# నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

## – నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 27: గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ మెదక్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 06 మండలాలైన , అల్లాదుర్గ్, రేగోడు, టేక్మాల్ ,హవేలీ ఘన్పూర్, పాపన్నపేట , శంకరంపేట ఆర్, 160 సర్పంచ్, 1402 వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో రేగోడు, శంకరంపేట ఆర్, అల్లాదుర్గ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట అర్డీఓ రమాదేవి స్థానిక అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన



మిరుదొడ్డి, నవంబర్ 27,( ప్రజా జ్యోతి ) : స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో గణేష్ రెడ్డి , ఎస్ఐ సమత తెలిపారు. గురువారం మిరుదొడ్డి మండల పరిధిలోని అందే , మిరుదొడ్డి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. నవంబర్ 30వ తేదీన నామినేషన్లు ప్రారంభం అవుతాయని, 14వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే పోలింగ్ కేంద్రల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఫహీం, పంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలి



నంగునూరు,నవంబర్ 27(ప్రజా జ్యోతి):- అంగన్వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలు పిల్లల తల్లులతో పాటు ఐదేళ్ల లోపు పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తోందని సిద్ధిపేట డీడబ్ల్యువో, సీడీపీవో శారద అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో బుధవారం రాత్రి మన ఊరు మన అంగన్వాడీ కళాజాత కళాకారులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న వివిధ సేవలపై సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. అంగన్వాడి టీచర్ తోట పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీడబ్ల్యువో, సీడీపీవో శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళా బృందం సభ్యులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అంగన్వాడీలో గర్భిణీ నమోదు నుంచి వాళ్లకు ఇచ్చే ఒకపూట భోజనం, గుడ్డు, పాలు అందిస్తున్నట్లు కళా ప్రదర్శనల ద్వారా వివరించారు. ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల వయసు పిల్లలకు ఇచ్చే బాలా, 16 కోడి గుడ్లు వంటి వాటిపై అవగాహన కల్పించారు. అంగన్వాడీలకు వచ్చే ఐదు సంత్సరాల లోపు వచ్చే పిల్లలకు ఒకపూట భోజనం ఇస్తున్నట్లు కళా ప్రదర్శన ద్వారా తెలిపారు. తల్లులకు ఇచ్చే సలహాలు, సంప్రదింపులు, ఆరోగ్య పరీక్షల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు భాస్కర్, రాజలింగం, లింగం, శిరీష, పోషణ అభియాన్ ప్రతినిధి శ్రీనివాస్, నవత, సుప్రజ, అంగన్వాడీ నంగునూరు పర్యవేక్షకురాలు,రజిత, అంగన్వాడీ టీచర్లు ఇందిర, ఎస్.లక్ష్మి, ఎం.లక్ష్మి, చంద్రకళ లింగమ్మ, పద్మ, రేణుక, నిర్మల, ఉత్తర, పద్మ, విమల, రాజమల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

## – మాజీ శాసనసభ్యుడు తుంకుంట నర్సారెడ్డి
## – సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడు తుంకుంట ఆంశారెడ్డి

గజ్వేల్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి) బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు. గజ్వేల్ మండలం రిమ్మన్ గూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. రిమ్మన్ గూడ కాంగ్రెస్ నాయకులు మాధవరావు నర్సింగ్ రావు ఐలమల్లు ఆధ్వర్యంలో సుమారు 30 మంది బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిన గజ్వేల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తుంకుంట నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుంకుంట ఆంశారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ డైరెక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పర్శయ్య



మిరుదొడ్డి ,నవంబర్ 27, (ప్రజా జ్యోతి) : మిడిదొడ్డి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మిరుదొడ్డి మండల పరిధిలోని లింగుపల్లి గ్రామానికి చెందిన పెద్దలింగన్నగారి పర్శయ్య ఎన్నికయ్యారు. రైతు బిడ్డ అయిన పర్శయ్యకు ఇవ్వడం పట్ల రైతులు అభినందనలు తెలిపారు. గురువారం ఆయన విలకరులతో మాట్లాడుతూ రైతు బిడ్డలే మార్కెట్ కమిటీలు చైర్మన్ గా డైరెక్టర్లుగా ఉంటేనే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముగిసిన ఆటల పోటీలు



చిన్నకోడూరు, నవంబర్27, (ప్రజా జ్యోతి):- గత రెండు రోజులుగా ఇబ్రహీంనగర్ ఆదర్శ కళాశాల పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలు ముగిసాయి. వాలీబాల్,కబడ్డీ,టేబుల్ టెన్నిస్ తదితర క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ బహుమతులు అందించారు. గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ గుండి ప్రవీణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## మల్కాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా ఆర్ విజయలక్ష్మి నామినేషన్



**తాండూరు, నవంబర్ 27 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన ఆర్ విజయలక్ష్మి గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి సమక్షంలో ఎన్నికల అధికారుల కు నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ గుర్తింపునిస్తుందని చెప్పారు. తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో కూడా గెలుపొందే అభ్యర్థులకు అండగా ఉంటామని చెప్పారు. తాండూరు మండలంలో అత్యధిక స్థానాలు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంశోధిన, మాజీ ఉప్పసర్పంచ్ షేక్ హసేన్ పటేల్, రఘు గౌడ్ గ్రామ పెద్దలు, కార్యకర్తలు ఉన్నారు.

## షీ టీం ఆధ్వర్యంలో ప్రగతి విద్యాలయంలో అవగాహన కార్యక్రమం

- సైబర్ నేరాలు, వేధింపులపై విద్యార్థుల్లో షీ టీంతో చైతన్యం
- షీ టీం పరిగి డివిజన్ ఇంచార్జ్ నర్సింహులు




**పరిగి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** మహిళల భద్రతను లక్ష్యంగా షీ టీం నిరంతరం కృషి చేస్తుందని పరిగి డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు అన్నారు. గురువారం పరిగి పట్టణం లోని ప్రగతి విద్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా,, పరిగి డియస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు షీ టీం పరిగి డివిజన్ ఇంచార్జ్ విద్యార్థులకు షీ టీం పని తీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పరిగి డివిజన్ ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వేధింపులు, ఈవ్-టీజింగ్ అరికట్టడం, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించడం ఈ విభాగం ముఖ్య భాద్యతలుగా తెలిపారు. అదే విధంగా పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 181 లేదా 100 నంబర్లకు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అదేవిదంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమ రవాణా తోపాటు మద్యపాన నిషేధం గురించి వివరించారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. విద్యాసంస్థలు, కాలేజీలు, ప్రజా ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలకు చట్టపరమైన రక్షణల గురించి తెలియజేయడం, హెల్ప్‌లైన్ నెంబర్ల వినియోగంపై సూచనలు ఇవ్వడం షీ టీం ప్రధాన విధుల్లో ఒకటి. మహిళల భద్రతకు అండగా నిలుస్తూ షీ టీం సేవలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయ హై స్కూల్ ప్రిన్సిపాల్ కల్పన, కరస్పాండెంట్ వి.ప్రకాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పదవికి నామినేషన్ సమర్పించిన ప్రవీణ్ గౌడ్



**తాండూరు, నవంబర్ 27 ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభమైంది. గురువారం తొలి రోజున సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థులలో జిన్గుర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి ప్రవీణ్ గౌడ్ తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల అధికారులకు నామినేషన్ ను దాఖలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మత్ అలీ, సీనియర్ నాయకులు శామప్ప, శ్రీనివాస్ గౌడ్,నరేష్ గౌడ్, ఆశీమ్ అలీ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ పోరు.. తొలివిడత నామినేషన్లు పర్వం షురూ..





**యాలాల్, నవంబర్ 27 ప్రజాజ్యోతి :** తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం గురువారం నుంచి ప్రారంభమైంది. ఇవాళ తొలి దశ నామినేషన్లు వేస్తున్నారు అభ్యర్థులు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. యాలాల మండల కేంద్రంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని డిప్యూటీ ట్రైని కలెక్టర్ చంద్ర కిరణ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నేటి నుంచి ఈనెల 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తునట్లు తెలిపారు. ఈనెల 30న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణకు డిసెంబర్ 3వ తేదీ వరకు గడువు ఉంటుందని స్పష్టం చేశారు. డిసెంబర్ 11వ తేదీన తొలి విడతలో మండల పరిధిలోని 39 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు, 318 వార్డులకు, ఎన్నికలు జరుగుతాయన్నారు. యాలాల సర్పంచ్ అభ్యర్థిగా సిద్రాల శ్యాం ప్రసాద్ తన నామినేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో... అన్నారం పందు గౌడ్ శేఖర్ చారి కృష్ణయ్య భాస్కరాచారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు న్యాయం చేయండి...

- టిజేఎసి వికారాబాద్ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ - సర్పంచ్, వార్డు రిజర్వేషన్లలో బీసీల వాటా గణనీయంగా తగ్గింపు
- గత నోటిఫికేషన్‌తో పోల్చితే వందల స్థానాలు కోల్పోయిన బీసీలు



**పరిగి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ కేటాయింపుల్లో బీసీ సమాజం పట్ల తీవ్ర అన్యాయం జరిగిందని టిజేఎసి వికారాబాద్ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఆరోపించారు. బీసీల జనాభా రాష్ట్రంలో 60 శాతం కన్నా ఎక్కువ ఉన్నప్పటికీ, రిజర్వేషన్లలో 20 శాతం కూడా ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి అవమానమని చెప్పారు. వికారాబాద్ జిల్లాలో మొత్తం 594 గ్రామ పంచాయతీల్లో బీసీలకు కేటాయించిన సర్పంచ్ స్థానాలు కేవలం 107 మాత్రమే, ఇది 18.01%. బీసీలకు ఇవ్వాల్సిన శాతం 22.3% అయితే ఇవ్వాల్సినవి 132 స్థానాలు కావాలి. ఇలా బీసీలు 25 సర్పంచ్ స్థానాల నష్టం వాటిల్లిందని తెలిపారు. గత నోటిఫికేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ ఉండగా ఇవ్వాల్సిన సర్పంచ్ స్థానాలు 249. ప్రస్తుత కేటాయింపుతో పోల్చితే బీసీలు 142 సర్పంచ్ స్థానాలు కోల్పోయారు అని ముకుంద నాగేశ్వర్ అన్నారు. జిల్లాలోని మొత్తం 5058 వార్డుల్లో, బీసీలకు కేటాయించినవి 995 మాత్రమే, అంటే 19.67%. కానీ 22.3% ప్రకారం ఇవ్వాల్సినవి 1127 కావాలి. దీంతో బీసీలకు 133 వార్డు సభ్యుల నష్టం జరిగింది. గత ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం 42% ఇస్తే ఇవ్వాల్సిన వార్డులు 2124, ప్రస్తుతం 995 మాత్రమే ఇవ్వడంతో బీసీలకు 1129 వార్డు సభ్యుల స్థానం నష్టం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం కోర్టు తీర్పులను ఆధారంగా తీసుకుని 50% మించకుండా రిజర్వేషన్లు కేటాయించడంతో బీసీల మెజారిటీ హక్కులు మసకబారుతున్నాయని ఆయన విమర్శించారు. బీసీల ప్రజాస్వామిక హక్కుల కోసం ముందుకు వచ్చి స్వయం పోరాడాలి, సామాజిక న్యాయం కోసం బీసీ వర్గాలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ముకుంద నాగేశ్వర్ పిలుపునిచ్చారు.

## కొండాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా శారద రెడ్డి నామినేషన్



**తాండూరు, నవంబర్ 27 ప్రజాజ్యోతి :** పెద్దేముల్ మండలం కొండాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా శారద రెడ్డి ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలిసారిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించడం కోసం కొండాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని చెప్పారు. గ్రామ ప్రజల మద్దతుతో ముందుకు వెళతానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సిములు, లాలయ్య, లాజర్, నగేష్, గ్రామ ప్రజలు యువకులు ఉన్నారు.

## కృత్రిమ మేధ ఆధారిత విద్యా మార్పులపై ఫిక్కీ సదస్సు



Prof. Anil Sahasrabuddhe (5th from left), Chairman, National Educational Technology Forum (NETF) and National Assessment and Accreditation Council (NAAC);

**శేరిలింగంపల్లి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** భారత వాణిజ్య, పారిశ్రామిక మండళ్ల సమాఖ్య (ఫిక్కీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ది పార్క్‌లో 'ఫ్యూచర్ ఫార్వర్డ్ కృత్రిమ మేధ ఆధారిత ప్రపంచానికి విద్యను పునర్నిర్మించడం'అనే అంశంపై రెండో ఎడిషన్ జరిగింది. ఈ సదస్సు దేశ భవిష్యత్తు కోసం విద్యా వ్యవస్థను ముందంజలో నిలిపేందుకు ఒక వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా విధాన నిర్ణేతలు,విద్యావేత్తలు, శిక్షణా సంస్థలు కృత్రిమ మేధ ఆధారిత ఆవిష్కరణలతో వేగంగా మారుతున్న విద్యా రంగంపై లోతైన చర్చలు జరిపారు. నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం (ఎన్ఈటీఎఫ్), నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (నాక్) చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుద్ధే ఈ రెండు రోజుల సదస్సులో కీలకోపాన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బీజే రావు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి, ఎన్‌సీఈఆర్టీ ఈఎస్డీ, పీఎఆర్ఏకేహెచ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఇంద్రాణి భదూరి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టా రెడ్డి పాల్గొన్నారు. ఫైర్‌సైడ్ చాట్ సెషన్లో 'ఏఐ ఇన్ ఎడ్యుకేషన్, స్కిల్లింగ్: ఎనేబుల్ ఆర్ డిస్రప్టర్‌లో యువజన, పర్యాటక, సంస్కృతి, క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయేష్ రంజన్ తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఫిక్కీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ చైర్మన్ వీవీ రామ రాజు, కో-చైర్మన్ మీల జయదేవ్ పాల్గొన్నారు. విద్యా రంగ నాయకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ సదస్సు ఉన్నత విద్యా సంస్థల నుంచి చాన్సెలర్లు, వైస్ చాన్సెలర్లు, డీన్లు, రిజిస్ట్రార్లు, డైరెక్టర్లు, టెక్నికల్, నాన్-టెక్నికల్ కళాశాలల ప్రతినిధులు, వ్యవస్థాపకులు, సీఈఓలు,ఛైర్మన్లు, డైరెక్టర్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఒకే వేదిక పైకి తీసుకు వచ్చింది. ఈ కార్యక్రమం విద్యా రంగ ఆలోచనాపరులు,నిర్ణయాధికారులతో చురుకైన చర్చలు జరిపే అత్యుత్తమ వేదికగా నిలిచింది. ఇది సృజనాత్మక ఆలోచనలు,ఉత్తమ పద్ధతులు, గ్లోబల్ దృక్కోణాల పరస్పర మార్పిడికి దోహదపడుతూ అంతర్జాతీయ సహకారం, భాగస్వామ్యాలకు మార్గం సుగమం చేసింది. ఈ సదస్సు ప్రధానంగా ఏఐ విద్య, స్కిల్లింగ్, ఉపాధి అవకాశాలను ఎలా మార్చుతోంది అనే అంశంపై దృష్టి సారించింది. ముఖ్యంగా స్కిల్లింగ్ ఫ్రేమ్‌వర్క్‌లు, పరిశ్రమ భాగస్వామ్యాలను ఉన్నత విద్యలో సమీకరించడం, గ్రీన్ ఎకానమీ, సెమీకండక్టర్స్ వంటి కొత్తగా వెలుగులోకి వస్తున్న రంగాలకు విద్యార్థులను సిద్ధం చేయడం, ఉపాధ్యాయ శిక్షణ, డిజిటల్ టూల్స్, సమగ్రత, విద్యార్థుల శ్రేయస్సు ద్వారా పాఠశాల విద్యను బలోపేతం చేయడం, విద్యా సంస్థల నాయకులకు డిజైన్ థింకింగ్, విద్యార్థి కేంద్రీకృత నాయకత్వ ధోరణులను అందించడం, విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ భాగస్వాములతో గ్లోబల్ సహకారం పెంచడం వంటి అంశాలు ఉన్నాయి.



Anil Sahasrabuddhe (extreme left), Chairman, National Educational Technology Forum (NETF) and Nation

ఈ సదస్సు మొదటి రోజు 'ఏఐ ఇన్ ఎడ్యుకేషన్'లో ఉన్నత విద్యలో స్కిల్లింగ్, ఎంప్లాయబిలిటీ, గ్రీన్ ఎకానమీ, సెమీకండక్టర్ అవకాశాల కోసం విద్య, పాఠశాల విద్య బలోపేతం వంటి అంశాలపై ప్యానల్ చర్చలు నిర్వహించారు. ఇక రెండో రోజు విద్యా సంస్థల నాయకులు,అధ్యాపకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సమాంతర వర్క్‌షాప్‌లు కలవు. వీటిలో విద్యా నాయకుల కోసం డిజైన్ థింకింగ్,విద్యలో బాధ్యతాయుతమైన కృత్రిమ మేధ,ప్రిన్సిపాళ్లు, డీన్ల కోసం విద్యార్థి కేంద్రీకృత నాయకత్వం, బోధన, అభ్యాసంలో ఆవిష్కరణలు ఉంటాయి.

## ఘనంగా కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 27 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ, తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ప్రదీప్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా,శ్రీకాంత్ మండల విద్యాధికారిగా కుమార్ చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచి పట్టుదలతో చదువుకొని తల్లిదండ్రులు కన్న కలలను జీవితంలో సాధించి ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు. తర్వాత స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారి విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,స్వయం పరిపాలన దినోత్సవం ఉపాధ్యాయులు,చిన్నారి విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి సిద్ధం

- మద్యం, డబ్బు, బిర్యానీలు, నా నుంచి ఆశించకండి.
- మీ అభిమాన సర్పంచ్ అభ్యర్థి ఎమ్ గిరిబాబు



**షాబాద్ నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** పనిచేసే అభ్యర్థిని ఒకటికి పది సార్లు గుర్తించి మీ ఓటు వేయండి పని చెప్తే మర్చిపోయే వానికి ఓటు వేస్తే ఇంకా 5సంవత్సరాలు వెనక్కి మన గ్రామం వెళుతుంది. సంపాదించుకుందాము అనే వారికి ఓటు వేయకండి గ్రామాని అభివృద్ధి చేద్దాము అని ఆలోచన ఉన్న నాయకునికి మీ ఓటు వేయండి యువతకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి. షాబాద్ మండలంలోని మన్మర్రి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు మన్మర్రి గ్రామ వాసి ఎమ్ గిరిబాబు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రజాసేవను లక్ష్యంగా పెట్టుకుని రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఎన్నికల ప్రచార ప్రక్రియలో ప్రజలతో మాట్లాడిన ఎమ్ గిరిబాబు మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో మద్యం, డబ్బు, బిర్యానీలు, ఇతర సౌకర్యాలు నా ద్వారా ఎవ్వరూ ఆశించవద్దు. నేను కొనుగోలు ఓట్లకు వ్యతిరేకం. మీ సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి కోసం నిజాయితీతో పని చేయడం నా ధ్యేయం అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో 100% రాజీలేని పోరాటం చేస్తాను. చెడు వ్యసనాలకు బానిసలు చేసే రాజకీయాలు నాకు దూరం. అభివృద్ధి చేసేదే నాయకుడు, ప్రజల పక్షాన నిలబడేదే నాయకుడు. అలాంటి నాయకుని ఎన్నుకునే బాధ్యత ఓటర్లదే అని అన్నారు. గిరిబాబు తన ప్రచారంలో యువత, మహిళలు, రైతులతో భేటీ అవుతూ గ్రామ స్థాయి సమస్యలను తెలుసుకుంటూ నడుస్తున్నారు. ప్రజలకు చేరువ అవుతూ అభివృద్ధి పట్ల తన దృక్పథాన్ని తెలియజేస్తున్నారు. అలాగే ప్రజలను విజ్ఞప్తి చేస్తూ... మీ ఓటును అమ్ముకోవద్దు. ఓటు అంటే బాధ్యత. మీ ఓటును అమ్మితే భవిష్యత్తు అంధకారంలోకి నెట్టినట్టే. సమాజం పట్ల అవగాహన, అభ్యుదయ భావాలు ఉన్న నాయకులను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

## అందరికీ అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు

- జనప్రియ అప్ స్కేల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.క్రాంతి కిరణ్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** అందరికీ అందుబాటు ధరల్లో ఉండే గృహ సముదాయాల నిర్మాణాలు మొదలు పెట్టామని జనప్రియ అప్ స్కేల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.క్రాంతి కిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జనప్రియ అంటేనే నమ్మకం అని, నాలుగు దశాబ్దాల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. నమ్మకమైన సేవలకు కేరాఫ్ గా 40 ఏళ్లు పూర్తి చేసుకుని, 40 వేల ఫ్లాట్లు నిర్మించిన సందర్భంగా నగరంలోని లోని జేఆర్సీ కన్వెన్షన్ లో 40వ వార్షికోత్సవ వేడుకలతో పాటు తన తండ్రి, మెంటర్, జనప్రియ అప్ స్కేల్ ఫౌండర్ ఛైర్మన్ కె.రవీందర్ రెడ్డి 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రముఖ సింగర్ రేవంత్ పాల్గొని అహుతులను అల్లరించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ప్రాజెక్టులు చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీసీలను నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- కోట్ల వాసుదేవ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి
- బొంగు వెంకటేష్ గౌడ్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**ఎల్బీనగర్, నవంబర్ 27, ప్రజాజ్యోతి ప్రతినిధి :** పంచాయతీ ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ తగ్గించడంపై రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్ మరియు అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలని కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా బీసీలకు పంచాయతీ,విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుంది అని 9వ షెడ్యూల్లో పెట్టి రాజ్యాంగ సవరణ చేయడం మూలంగా ఆ రిజర్వేషన్లు నిలబడతాయి కానీ మీరు జీవో నెంబర్ 9 తీసుకొచ్చి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి ఆ బిల్లు గవర్నర్ కు పంపి సంతకం చేయకుండానే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేశారు అది ముమ్మాటికి బీసీల గొంతు కోయడమే అని టిఆర్పి నాయకులు మండిపడ్డారు మండిపడ్డారు.

**పున్న కైలాస్ నేతకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తి మద్దతు :** నల్గొండ జిల్లా ముద్దుబిడ్డ ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ కెరటం నల్లగొండ డిసిసి అధ్యక్ష పదవి ఏఐసిసి ఇచ్చినందుకు దానికి కుట్రపూరితంగా డిసిసి అధ్యక్ష పదవి రద్దు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నటరాజన్ కు వినతిపత్రి ఇవ్వడం చాలా దుర్మార్గం అని టిఆర్పి నాయకులు అన్నారు. పున్న కైలాష్ నేత తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రమే ముఖ్యమని రాష్ట్ర కోసం పనిచేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకున్నా పార్టీ కోసం 30 ఏళుగా కృషి చేశారు అధికారం వచ్చినా 23 నెలలైనా ముఖ్యమంత్రి మీద నమ్మకంతో పార్టీ కోసం పని చేస్తూ వస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర డిసిసి అధ్యక్షుల పదవుల్లో పున్న కైలాష్ నేతకు నల్లగొండ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే అది ఓర్వలేని కోమటిరెడ్డి బ్రదర్స్ పున్న కైలాష్ మీద తిరుగుబాటు ఎగురవేస్తున్నారు కైలాస్ నేత మీద ఫిర్యాదులు చేస్తున్నారు ఇది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ సమాజం ఊరుకోకుండా కోమటిరెడ్డి బ్రదర్స్ మీద తిరుగుబాటు ఎగరవేస్తాం. మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలి క్యాబినెట్ నుంచి మీ యొక్క ఏదైతే పోర్ట్ పోలియో ఉందో దానికి మీరు రాజీనామా చేయాలి లేనియెడల అదే నల్గొండ జిల్లాలోని మీ నియోజకవర్గంలో ఎట్లా తిరుగుతారో చూస్తాం. ఈ కార్యక్రమంలో గద్దగూటి స్వామి ముదిరాజ్, కార్యదర్శి ఆలే వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం

- భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది
- మూడుచింతలపల్లి వ్యవసాయ అధికారి రవి కుమార్



**శామీర్ పేట్, నవంబర్ 27, (ప్రజాజ్యోతి) :** హార్వెస్టర్ మిషన్‌తో వరి పంటను కోసే సమయంలో వరిని పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరి కొయ్యలను తగలబెడుతున్నారు. దీనివల్ల రైతులకు అధిక నష్టాలు వచ్చే అవకాశముందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్దని రైతులకు మూడుచింతలపల్లి వ్యవసాయ అధికారి రవికుమార్ సూచిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుందనీ, వరి కొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. వరి కొయ్యలు కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుందన్నారు. నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందనీ, ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయన్నారు. దీంతో పంట దిగుబడి సరిగా రాకపోవడంతో పాటు, భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయన్నారు. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతినడమే కాకుండా పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుందనీ తెలిపారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన పారమిత హెరిటేజ్ విద్యార్థులు

కరీంనగర్ టౌన్, నవంబర్ 27( ప్రజాజ్యోతి) ఈ నెల 28,29వ తేదీలలో తెలంగాణ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా లోని మోయినాబాద్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బాలబాలికల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల కు చెందిన 5 గురు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు



గోపీకృష్ణ తెలిపారు. ఈ పోటీల అండర్-13(బాలుర) విభాగంలో 6 వ తరగతి కి చెందిన సి.హెచ్.అన్విక్ష్ , అండర్-15 బాలికల విభాగంలో 7 వ తరగతి కి చెందిన వై. క్రీనా, అండర్-15 బాలుర విభాగంలో 9 వ తరగతి కి చెందిన బి. సుక్రీత్, యం. రిశబ్, అండర్-17 బాలుర విభాగంలో 10 వ తరగతి కి చెందిన పి. శశిధృవ్ ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కరీంనగర్లో నిర్వహించిన బాల బాలికల ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాఎం ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రబీంద్ర పాత్రో, రాము, భవానీ మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు సరిగొమ్ముల రాజు , సాగర్ లు పాల్గొన్నారు.

## శాతవాహన వీసీ కి ఘన సన్మానం

కరీంనగర్ టౌన్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) మొట్టమొదటిసారిగా తెలుగు విభాగానికి పిహెచ్డి అవకాశం కల్పించినందుకు శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య



విసి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ కు శాతవాహన స్టూడెంట్ లీడర్ జె ఏ సి చైర్మన్ చెన్నమళ్ళ చైతన్య ఆధ్వర్యంలో తెలుగువిభాగం ఆచార్యులు, విద్యార్థులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి , గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం ఆచార్యులు డా. జి. లక్ష్మీ నారాయణ, డా. పావని , స్వరాజ్యం, కుందేటి సత్యనారాయణ, బోడకుంట రమేష్ శనిగరం అరుణ్,పుష్ప, చుక్క శ్రీనివాస్, రవి, జగన్ ,నైతం సాయికృష్ణ, రాఘవ, లావణ్య, శ్రీలత, పావని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం 46 జీవోతో బీసీలను ముంచాలని చూస్తోంది : శీలం స్వామి

ముస్తాబాద్, నవంబర్ 27: ( ప్రజా జ్యోతి ) సర్పంచ్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాలపై తీవ్రమైన అన్యాయం చేసిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్తాబాద్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు రావడం బీసీలతో చేసిన మోసమని ఆయన విమర్శించారు. "బీసీలకు న్యాయం చేస్తున్నామంటూ పాలాభిషేకాలు చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఎన్నికల దశలో మాత్రం బీసీలను పూర్తిగా ముంచే ప్రయత్నం చేస్తున్నారు" అని శీలం స్వామి తీవ్రంగా వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సవరణకే శాశ్వత పరిష్కారం జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల రిజర్వేషన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం రాజ్యాంగ సవరణ ద్వారానే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఇటీవల బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్కు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినట్లే, రాజ్యాంగ సవరణకు కూడా పార్టీలు ఏకగళంగా మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణ బీసీల చైతన్యం ప్రత్యేకత స్థానిక సంస్థల రిజర్వేషన్ల పై వివాదం మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, బీహార్ రాష్ట్రాల్లో కూడా వచ్చిందనీ, అక్కడ బీసీలు పెద్ద స్థాయిలో ఉద్యమాలు చేయలేదనీ, కాని తెలంగాణలో మాత్రం బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరగడం గర్వించదగిన విషయం అని ఆయన అన్నారు. "ఇది తెలంగాణ బీసీల చైతన్యానికి ప్రతీక" అని అభినందించారు. 243- డి(6)



ప్రకారం రాష్ట్రానికే అధికారం రాజ్యాంగంలోని 243- డి(6) ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందన్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ చేసి, దాని ఆధారంగా జీవో జారీ చేసినందున అది పూర్తిగా న్యాయబద్ధమని స్పష్టం చేశారు. ఇందిరా సహానీ కేసు, కృష్ణమూర్తి కేసు, సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు ం ఇవన్నీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు పెంచడం రాజ్యాంగబద్ధమే అని నిర్ధారిస్తున్నాయని వివరించారు. 'స్టే' ఎలా ఇచ్చారు? ం శీలం స్వామి ప్రశ్న రిజర్వేషన్ల కేసులో 80 బీసీ సంఘాలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశాయి. పిటిషనర్ల వాదనలు వినకుండానే స్టే ఎలా ఇచ్చారంటూ శీలం స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. "రిజర్వేషన్ల పెంపుకు ఎలాంటి న్యాయపరమైన, చట్టపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు. కేసు బలంగానే ఉంది. చివరకు సుప్రీంకోర్టులో గెలుపు ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీలను మోసగించే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తే, ప్రభుత్వం ఎదుట పెద్ద ఎత్తున బీసీ వర్గాలు పోరాటాలకు దిగుతాయని హెచ్చరించారు.కార్యక్రమంలో ఈర్ల విజయేందర్, కోడె శ్రీనివాస్, మాచర్ల బాలయ్య, చీకోటి మహేష్, ఈర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ" వైద్య పరీక్షలు తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- టీఎన్జీవో భవన్ లో మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) జిల్లాలోని మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలను మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ టీఎన్జీవో సంఘ భవనంలో ఎన్జీవోల సంఘం, జిల్లా వైద్యారోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమం జరిగింది.

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. సుమారు 50 వేల రూపాయలు విలువచేసే 45 రకాల పరీక్షలు ఈ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఈ పరీక్షలు చేస్తారని తెలిపారు. ప్రత్యేక





క్యాంపుల ద్వారా కూడా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే టీఎన్జీవో భవన్లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు.టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం అభివృద్ధి చెందుతాయని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇందులో భాగంగా టీఎన్జీవో భవన్లో 300 మంది అంగన్వాడీ సిబ్బంది సహా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే మహిళా ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. అవసరమైన వారికి ఉచిత మందులు అందజేసినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బందితోపాటు అపోలో రీచ్, వాసన్ ఐ కేర్ ఆస్పత్రి వైద్యులు ఈ సేవలో పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సనా, ఉమ శ్రీ, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంగెం లక్షణ్ రావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళా జేఏసీ నాయకులు ఇరుమల్ల శారద, సునీత, సరిత, విజయలక్ష్మి, లలితమేరీ, రమణ, స్వరూపా, లక్ష్మీ బాగ్యలక్ష్మి ఉర్మిళ అస్గర్ అలీ గోవిందాపతి శ్రీనివాస్ వాస్తవి గౌడ్ కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి లవ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల పరంపర

- మొదటిరోజు 27 సర్పంచ్ నామినేషన్ దాఖలు...
- నామినేషన్ సెంటర్లను పరిశీలించిన కలెక్టర్
- పల్లెల్లో మొదలైన ఎన్నికల కోలాహలం
- లెక్కలు వేస్తున్న పోటీ అభ్యర్థులు....

రామడుగు,నవంబర్ 27 (ప్రజా జ్యోతి) గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా రామడుగు మండలంలో మొదటి రోజైన గురువారం నామినేషన్ల పరంపర కొనసాగింది. మండలంలో 23 గ్రామ పంచాయతీలకు గాను 27 మంది సర్పంచ్ కి,12 మంది వార్డు మెంబర్ కు నామినేషన్ దాఖలు వేశారు.నామినేషన్ల స్వీకరణక నవంబర్ 29 వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు.దీంతో పల్లెల్లో ఎన్నికల పండుగ వాతావరణం ఊపందుకుంది.

– నామినేషన్ సెంటర్లను పరిశీలించిన కలెక్టర్

రామడుగు మండలంలో 23 గ్రామపంచాయతీలకు



గాను అధికారులు 9 నామినేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి మండలంలోని వెదిర నామినేషన్ సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు నామినేషన్ దాఖలు వేయడానికి వచ్చిన అభ్యర్థులకు పలు సూచనలు ఇవ్వవలసిందిగా సూచించారు.నామినేషన్ దాఖలు వేసిన అభ్యర్థికి సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

– లెక్కలు వేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు.....!

స్థానిక సర్పంచ్ గా పోటీగా నిలబడే అభ్యర్థులు గ్రామాలలో కంటిమీద కునుకు లేకుండా లెక్కలు వేస్తున్నారు.ఏ సామాజిక వర్గానికి ఎన్ని ఓట్లు ఉన్నాయి,అందులో ఎవరిని కలిస్తే మనకు అనుకూలంగా ఓట్లు వస్తాయి అనే దానిపై తీవ్రంగా చర్చిస్తున్నారు.అంతేకాకుండా కమ్యూనిటీకి సంబంధించిన పెద్దలను కలిసే పనిలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు.అలాగే పలువురికి సైతం ఫోన్లు చేసి మీ కమ్యూనిటీ మద్దతు మాకే ఇవ్వాలని గెలుపొందిన తర్వాత సమస్యలు అన్ని తీరుస్తానంటూ ముందస్తు హామీలు ఇస్తున్నారు. మరి కీలకమైన సర్పంచ్ ఓట్లు ఓటర్లు ఎవరికి మొగ్గు చూపుతారు కొద్ది రోజులు చూడాల్సిందే మరి....

## కామర్స్ ఫోరం తరపున విద్యార్థులకు సిఏ కోర్సు పై అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్, నవంబర్ 27,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం లోని కామర్స్ అధ్యాపకులు ఏర్పాటు చేసిన జిల్లా కామర్స్




ఫోరం అధ్వర్యంలో జగిత్యాలలోని పలు పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడిసిన్ కాకుండా కామర్స్ విద్యపై ముఖ్యంగా చార్టెడ్ అకౌంటెన్సీ కోర్సు పై న్యూఢిల్లీలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వారి కరీంనగర్ శాఖ తరపున ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్లు హాజరై విద్యార్థులకు చార్టెడ్ అకౌంటెన్సీ కోర్సు పై పూర్తి అవగాహన కల్పించారు.విద్యార్థులు చార్టెడ్ అకౌంటెన్సీ కోర్సు చదవడానికి పట్టే సమయం,అయ్యే ఖర్చు,తరగతుల నిర్వహణ, చదవాల్సిన విధానం, పరీక్షలకు చెందిన వివరాలు, జీవితంలో ఎంత ఉన్నతంగా స్థిరపడవచ్చు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కరీంనగర్ శాఖ వైస్ చైర్మన్ వి.శేఖర్ రెడ్డి,సెక్రటరీ బెక్కంటి అజయ్,సీఏ విద్యార్థి విభాగం అధ్యక్షులు గందెశ్రీ శ్రీనివాస్ మాజీ సెక్రటరీ వెన్నంశ్యాంసుందర్ మల్లేశం,ఎం.శివకుమార్, శ్యాంసుందర్, జగిత్యాల కామర్స్ ఫోరం కన్వీనర్,నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మునిపట్ల రాజేందర్,కామర్స్ ఫోరం సభ్యులు అయిన జగిత్యాల జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల అధ్యాపకులు ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాల శ్రీనిధి ఉన్నత పాఠశాల శ్రీ ప్రతిభ ఉన్నత పాఠశాల ఎన్ ఎస్ వి జూనియర్ కళాశాల,నవ్య జూనియర్ కళాశాలలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంత వేడుకలు

మెట్ పల్లి, నవంబర్ 27, ప్రజా జ్యోతి: పట్టణంలోని సాయిరాం కాలనీ అంగన్వాడి కేంద్రం నందు మెట్పల్లి అర్బన్ పి.హెచ్.సి లో మెడికల్ ఆఫీసర్ గా సేవలందిస్తున్న వాణి రెడ్డి



కి అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతంము కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. వారు ప్రతి నిత్యం ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ఉపయోగించుకుంటూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నరు మహిళా గర్భిణీ లకు తల్లులకు,తధానంతరం ఏడు నెలల పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ అంగన్వాడి టీచర్ అమృత. ఆయా సుజాత, ఏఎన్ఎం ఆశా వర్కర్స్, సులోచన, సంకీర్తన, సుజాత, అద్విత్, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి ని కలిసిన డా.ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టూన్, నవంబర్ 27,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం లో రోడ్డు విస్తరణ కై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు



సుదర్శన్ రెడ్డి ని ఆయన కార్యాలయంలో కలిసి యావర్ రోడ్డు విస్తరణ విషయమై వినతిపత్రం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

జగిత్యాల పట్టణ ప్రజలకు చాలా రోజుల నుంచి యావర్ రోడ్డు ప్రధాన సమస్యగా మారింది. 2023లో జగిత్యాల పట్టణానికి సంబంధించి యావర్ రోడ్డు వెడల్పు జరిగితే దానికి ఏ విధమైన పరిహారం ఇవ్వచ్చు అనే విషయమై జిహెచ్ఎంసి కావచ్చు లేదా హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ట్రాన్స్ఫర్ ఆఫ్ డెవలప్మెంట్ రైట్స్ కింద రోడ్డు వెడల్పు కార్యక్రమం జరిగితే నష్టపరిహారం ఏ విధంగా ఇవ్వాలని విషయంలో జిహెచ్ఎంసి హైదరాబాద్ మున్సిపల్ పరిధిలో ట్రాన్స్ఫర్ ఆఫ్ డెవలప్మెంట్ రైట్స్ కింద రోడ్డు వెడల్పు జరిగితే డైరెక్ట్ గా వెబ్సైట్లో పెడితే బిల్డర్స్ మున్సిపల్ వారు తెలియజేసిన ప్రకారం పేమెంట్ చేసి ఆ హక్కును తీసుకొని అక్కడ వారు కన్స్ట్రక్షన్ చేస్తారనీ అన్నారు.జీవో మన జగిత్యాల పట్టణానికి సంబంధించి తీసుకురావడం జరిగింది అని అన్నారు.ఈ విషయంలో రాతపూర్వకంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులు సంక్షేమ పద్దులు రివ్యూ చేసే అధికారం రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులకు ఇచ్చారు అని, జగిత్యాల యావర్ రోడ్డు వెడల్పు విషయంలో సుదర్శన్ రెడ్డి నీ చొరవ తీసుకోమని కోరడం జరిగింది వెంటనే వారు సహాయకుల్ని పిలిచి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి తో మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా చెప్పడం జరిగింది. జగిత్యాల పట్టణ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా అని, అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలియజేస్తూ జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.

## ట్రాన్స్కో ఎడి ని సన్మానించిన మాజీ కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి

మెట్ పల్లి, నవంబర్ 27, ప్రజా జ్యోతి: పట్టణ ట్రాన్స్కో ఏఈ 2 బాధితుల నిర్వహిస్తున్న తిప్పాజీ రవి ఇటీవల పదోన్నతి పొంది మెట్పల్లి ట్రాన్స్కో ఎడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మెట్పల్లి 23వ వార్డు మాజీ కౌన్సిలర్ ఓజ్జల



బుచ్చిరెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ వారు భవిష్యత్తులో ప్రజల, అధికారుల మన్ననలను పొందుతూ ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ లైన్మెన్ సంజీవ్,బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఓజ్జల శ్రీనివాస్, సురేందర్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిధిలో వైన్ షాప్స్ తొలగించాలి

**అలయకమిటి చైర్మన్ ఇంగిలే రామారావు**

జమ్మికుంట, నవంబర్27( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిధిలో వైన్ షాప్స్ తొలగించాలని కరీంనగర్ ఆబ్కారీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కి



ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు వినతి పత్రం అందజేశారు. దర్శనం కు వచ్చే భక్తులకు వైన్స్ షాప్ కి వచ్చే మందు బాబులతో ఇబ్బంది అవుతుందని అన్నారు. వందల సంవత్సరాల ఆలయ ప్రాముఖ్యత దెబ్బతుంటుందని అన్నారు. వ్యాపారమే లక్ష్యంగా వైన్ షాపులు ఏర్పాటు చేసి చట్టవ్యతిరేకంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తెలిపారు..

## శిశుగృహ, బాలసదనం నుండి పిల్లల దత్తత

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న నాలుగు నెలల వయసున్న ఆడ శిశువును హుస్నాబాద్ కు చెందిన పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకున్నారు.బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న 13 సంవత్సరాల బాలికను తమిళనాడుకు చెందిన పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకున్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా దంపతులకు పిల్లలను దత్తత ఇచ్చారు. జిల్లా యువజన క్రీడా శాఖ



కార్యాలయంలో జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డి సి పి ఓ పర్వీన్, ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సాదినేని రమేష్ పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ నవంబర్ 27( ప్రజా జ్యోతి) తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం వేకువజామున కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా పడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని,ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలు,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని అ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నారు

## చల్లగుళ్ల కుటుంబాన్ని
# పరామర్శించిన మంత్రి తుమ్మల



**సత్తుపల్లి నవంబర్27(ప్రజా జ్యోతి)** పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు కు చెందిన చల్లగుళ్ళ నారాయణరావు అనారోగ్యంతో బుధవారం మృతిచెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, పువాళ్ళ ఉమా, చీకటి రంగారావు, టోపీ శ్రీను, చల్లగుళ్ల పుల్లయ్య, వినుకొండ కృష్ణ, కొప్పుల నరేందర్ రెడ్డి, తుమ్మల అభిమానులు ఉన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి నవంబర్27(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ గురువారం అనేక శుభకార్యాలలో పాల్గొని పలువురు నూతన దంపతులను ఆశీర్వదించారు. మండల పరిధిలోని కిస్టాపురం గ్రామ తండాలో బర్మావత్ వెంకటేశ్వరరావు, నాగమణిల కుమార్తె సుజాత, విజయ్ కుమార్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా రుద్రాక్ష పల్లి పంచాయతీలో రంగాపురం గ్రామంలో గల కాంగ్రెస్ నాయకులు గుర్రం రమేష్ వారి కుమారుల పంచల వేడుకల్లో పాల్గొని వారిని ఆశీర్వదించార. యాతాలకుంట గ్రామంలో ధారావత్ రామకృష్ణ, సుజాత వారి కుమార్తె భవాని వివాహం జరగగా వధూవరులను ఆశీర్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,దమట్టా అభిమానులు ఉన్నారు.

## స్వాములకు అన్నప్రసాద
# అందించిన పూర్ణచందర్రావు, స్వాతి దంపతులు



**సత్తుపల్లి నవంబర్27(ప్రజా జ్యోతి)** శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామిదేవాలయం గురువారం నాడు 170 మంది దీక్షాదారులకు అన్నప్రసాద వితరణ చేసిన మహంకాళి పూర్ణచంద్రరావు, స్వాతి దంపతులు. తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు, భీమిశెట్టి శ్రీనివాసరావు, పోలిశెట్టి శివకుమార్, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీ కొత్తూరు ఉమా, బాలాజీ రెడ్డి, చిల్లపల్లి చక్రవర్తి, పసుమర్తి గోపాలరావు, దోసపాటి దామోదర్, గోదా సురేష్, అయ్యప్ప భక్తులు ఉన్నారు.

## వలసపల్లి రమేష్‌ను
# పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి నవంబర్27(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని యథాలకుంట గ్రామానికి చెందిన వలసపల్లి రమేష్ అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం వారి స్వగ్రాహానికి వెళ్లి ఆయన పరిస్థితి పరిశీలించారు. ఆరోగ్యంపై పలు సూచనలు, సలహాలు అందజేసి మెరుగైన వైద్యం చేపించుకోవాలని తెలియజేశారు. ఆయనకు జరిగిన వైద్య పరీక్షల నివేదికను పరిశీలించి అండగా ఉంటాను ఇబ్బంది ఉంటే రండి అని హామీ ఇచ్చారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ తాటి మోహన్ రావు, మాజీ ఉప సర్పంచ్ వెచ్చా రామ్ ప్రసాద్, తమ్మిన రవి, ఈశ్వర్, పల్లె రామకృష్ణ, బొట్టు మధుసూదన్, చింత లక్ష్మీనారాయణ, బాలకృష్ణ కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

# కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఇన్చార్జిగా మురళి

– నియామకపత్రం అందజేసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**సత్తుపల్లి నవంబర్27(ప్రజా జ్యోతి)** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్,సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేస్తూ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సత్తుపల్లిలో యూనియన్ బలోపేతానికి కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్తుపల్లి ఇన్చార్జిగా గాదే మురళీ కృష్ణను నియమించి నియామక పత్రాన్ని అందజేసిన వైస్ ప్రెసిడెంట్ రజాక్.రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి సంస్థ లాభాలలో మొదటి సంవత్సరం 5000 , రెండవ సంవత్సరం 5,500 రూపాయలు ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ యూనియన్ అని తెలియజేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో నాయకులు క్రాంతి కుమార్,రామారావు, బాలాజీ,పోచం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, కొలుగూరి వెంకటస్వామి , బాజీ,రవిశంకర్,ఖాజా, చాంద్,ఐ వి రెడ్డి ,శ్రీధర్, సురేష్ , శ్రీనివాస్,సందీప్, దావూద్, రాము, రాంబాబు, శ్రీధర్,అఫ్రోజ్, పాషా, రాజశేఖర్, కిరణ్ ,గోపి , విజయ్,శుభానీ,వీరబాబు, రాజేష్, ప్రసాద్, సత్యం, ఎస్కే సుభాని, శ్రీను లోకేష్, పవన్, వెంకటేశ్వరావు, రమేష్, ఇతర ముఖ్య నాయకులు , కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న మట్టా



**కల్లూరు నవంబర్ 27 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురం గ్రామంలో తలపారెడ్డి వెంకటరామిరెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మట్టా మాట్లాడుతూ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు వై. శ్రీనివాసరావు, ఏనుగు సత్యంబాబు ఇందిరమ్మ కమిటీ కార్యకర్తలు లబ్ధిదారులు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరికి సంతోషాన్ని కలిగించే
# సంతృప్తికరమైన అభిరుచి అలవాటుగా ఉండాలి

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – చిన్నప్పటి నుండి తపాలా స్టాంపులను అసక్తిగా సేకరించాను
– వివిధ రకాల స్టాంపులతో దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి ప్రతిబింబిస్తాయి
– డిపిఆర్‌సి భవనంలో నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లాస్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్









**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక తమకు సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి ప్రతి ఒక్కరికి అలవాటుగా ఉండాలని,దాని వలన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస పెరగడానికి దోహదపడుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.డి.పీ.ఆర్.స భవనంలో గురువారం జిల్లా తపాలా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే ఖమ్మం జిల్లా స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ 2025 ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు.ఏర్పాటు చేసిన వివిధ రకాల తపాలా స్టాంపుల ప్రదర్శనను విద్యార్థులతో కలిసి అసక్తిగా కలెక్టర్ తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చిన్నతనంలో తాను పోస్టల్ స్టాంపులను చాలా ఆసక్తితో సేకరించేవాడినని, స్నేహితులతో తపాలా స్టాంప్ లను మార్చుకొని చాలా పెద్ద కలెక్షన్ పెట్టుకునే వాడినని గుర్తు చేసుకున్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.చిన్నతనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన చాలా మంది ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారని, స్నేహితుల పేరెంట్స్ గల్ఫ్ దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి స్టాంపులు తీసుకుని రావాలని కోరినట్లు కలెక్టర్ తెలిపారు. స్టాంపుల సేకరణ చాలా సంతోషాన్ని కలిగించిందని, అది ఒక దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి,విజ్ఞానం చూపిస్తుందని అన్నారు.ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ పిల్లలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తికి ఆనందాన్ని కల్గించే ఒక హాబీ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. హాబీ మన వ్యక్తిత్వం, పరిశోధనతత్వం, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస, క్రమశిక్షణ పెరగడానికి ఉపయోగ పడుతుందని అన్నారు.ప్రస్తుత జనరేషన్ ఎక్కువ డిజిటల్ వైపు అడుగులు వేస్తుందని, ఔట్ డోర్ యాక్టివిటిస్, స్నేహితులతో బయట ఆడుకోవడం చాలా తగ్గిపోయిందని, దీని వలన లాభాల కంటే నష్టం ఎక్కువగా జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.పిల్లలు డిజిటల్ ప్లాట్ ఫారం మొబైల్,ఇన్స్టగ్రామ్,ఫెస్బుక్,వాట్సప్ యూట్యూబ్ లలో తక్కువ సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. ఫిలాటెలిక్ అలవాటు పోస్టల్ స్టాంపు సేకరణ చాలా ఆనందం కలిగిస్తుందని, మనం కొంచెం శ్రమ పెట్టి సేకరించిన స్టాంపులు లేదా ఇతర హాబీల వలన మనకు అధిక సంతృప్తి వస్తుందని అన్నారు.పోస్టల్ స్టాంపు సేకరణ అలవాటు భవిష్యత్తు తరాలకు అందించాలని కలెక్టర్ కోరారు.అనంతరం జిల్లా పోస్టల్ భీమాపాలసీ పరిహారం చెక్కులను లబ్ధిదారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందజేశారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ పర్యవేక్షకులు వీరభద్ర స్వామి,పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్‌ను
# ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 3 లో ఉన్న డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో ఎన్నికల సజావు నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో పాత్రికేయులు తమ వంతు పాత్ర పోషించాలని,ఎతికల్ ఓటింగ్,ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని, ఎన్నికలకు సంబంధించి సరైన సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీడియా సెంటర్ ద్వారా పాత్రికేయులకు అవసరమైన సరైన సమాచారం సకాలంలో అందించడం జరుగుతుందని, ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఊహాగానాలకు చెందిన వార్తలను వెరిఫై చేసుకోకుండా రాయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా మీడియా సెంటర్ లోని ఎంసిఎంసీ కమిటీని సంప్రదించి అనుమతి తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, డిపిఓ ఆశాలత, అదనపు పిఆర్వో ఎండి. అయూబ్ ఖాన్,ఎంసిఎంసి కమిటీ సభ్యులు,కార్యాలయ టైపిస్ట్ ప్రవళిక,కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్,హరీష్, సిబ్బంది చింతల శ్రీనివాస్ రావు, చావా నారాయణ, తాజుద్దీన్, మంగ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సికిల్‌సెల్, తలసేమియా
# రోగుల కోసం రెండు రోజుల ప్రత్యేక వైద్య శిబిరాలు

– కలెక్టర్ జితేష్ పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 27 ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సికిల్‌సెల్, తలసేమియా దీర్ఘకాలిక రక్తవ్యాధులతో బాధపడుతున్న రోగుల కోసం ఈనెల 28%-%29, తేదీల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలన్న లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, రోగుల ఆరోగ్య పరిస్థితిని నిర్ధారించడం, అవసరమైతే నిరంతర చికిత్సకు అనుసంధానం చేయడం, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం ఈ శిబిరాల ప్రధాన ఉద్దేశం అని కలెక్టర్ వెల్లడించారు, వైద్య శిభిరాలు ఈ కింద తెలిపిన విధంగా నిర్వహించబడతాయన్నారు, ఇందులో భాగంగా28- న ఉదయం 8:00 %-% మధ్యాహ్నం 12:30 నర్సాపురం రైతు వేదిక, దుమ్ముగూడెం (దేవాలయం పక్కనే, ప్రధాన రహదారి, లక్ష్మీనగరం వైపు) అదే రోజు 28 న మధ్యాహ్నం 2:00 %-%సాయంత్రం 6:00భద్రాచలం రైతు వేదిక (మార్కెట్ యార్డ్‌లో)29- న ఉదయం 8:00 %-% మధ్యాహ్నం 12:30అశ్వారావుపేట రైతు వేదిక(నారాయణపురం గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన) నారాయణపురం గ్రామం, అశ్వారావుపేట మండలం.29- న మధ్యాహ్నం 2:00%-%సాయంత్రం 6:00 రామవరం రైతు వేదిక చుంచుపల్లి మండలం. లో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు, వైద్య శిబిరానికి హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా రానున్న నిపుణులైన వైద్యుల బృందం ఈ శిబిరాల్లో రోగుల నిర్ధారణ, వైద్య సలహాలు, అవసరమైన చికిత్స పద్ధతులు వివరిస్తారని తెలిపారు ,సికిల్‌సెల్, తలసేమియా రోగులకు మెడికల్ కార్డుల జారీ, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు యు డి, ఐ డి నమోదు, కౌన్సిలింగ్ సేవలు పూర్తిగా ఉచితంగా అందించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఈ వ్యాధులు గుర్తించిన పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను సమీప శిబిరానికి తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్యుల సూచనలు పొందాలని కోరుతూ, రోగుల ఆరోగ్య రక్షణలో ప్రతి కుటుంబం చురుకైన పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు.

## అంతర్రాష్ట్ర కవితల పోటీలో భద్రాద్రి వాసికి ప్రధమ స్థానం



**భద్రాచలం టౌన్, నవంబర్ 27(ప్రజాజ్యోతి)** మహారాష్ట్ర గడ్చి రోలి జిల్లా, సిరోంచ పట్టణం మరాఠీ - తెలుగు ద్విభాషా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్రాష్ట్ర కవితల పోటీలో భద్రాచలం వాసి, న్యాయవాది, కవి పామరాజు తిరుమలరావు రాసిన 'మాతృభాష వేదన' కవిత ప్రధమ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు మనోహర్ సలాస్కర్ తెలియచేసారు. మరాఠీ - తెలుగు ద్విభాషా కవితల పోటీలో 310 మంది కవులు పాల్గొన్నారు. కవి పామరాజు తిరుమలరావుని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, పాకాల దుర్గాప్రసాద్, యేగి సూర్యనారాయణ, జి. యస్. శంకరరావు, సోమరౌతు శ్రీనివాస్, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, డాక్టర్ కె. రవికుమార్, డాక్టర్ పి. రాజశేఖర్, డాక్టర్ పి. విజయరావు, ప్రముఖ కవులు మాల్యశ్రీ, ఎన్.సి. హెచ్. చక్రవర్తి, డాక్టర్ వీధుల రాంబాబు, కె. వి. వి.యస్. మూర్తి, డాక్టర్ గోళ్ళ భూపతి రావు, బోగాల శ్రీనివాస్ రెడ్డి,రాజా శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు ఎం.వి. రమణారావు, గొడపర్తి నాగరాజు, ఎం. వి. ప్రసాద్, కొడాలి శ్రీనివాసన్, పేరాల నాగరాజు, ఎం వి. రమణ, ఇండ్ల శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

## ఈసాల శ్రీకాంత్ మృతదేహానికి నివాలు



**జూలూరుపాడు నవంబర్ 27 ప్రజా జ్యోతి** జూలూరుపాడు మండలం శంభూనిగూడెం గ్రామానికి చెందిన ఈసాల శ్రీకాంత్ హార్ట్ స్ట్రోక్ తో మరణించడం తో స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు లాకావత్ గిరిబాబు విషయం తెలుసుకొని వారి స్వగృహమైన శంభూని గూడెం గ్రామానికి వెళ్లి శ్రీకాంత్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రాగాడ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యదలపల్లి వీరభద్రం, మాజీ ఎంపీటీసీ ఈసల వెంకటేశ్వర్లు తోపాటు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం' సందర్భంగా హైదరాబాద్‌లో సీబీసీ నిర్వహించిన ప్రదర్శనను సందర్శించిన భారత అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ

హైదరాబాద్,నవంబర్27(ప్రజాజ్యోతి): రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీలు గురువారం నిర్వహించిన 'ఫోటో ఎగ్జిబిషన్'ను తెలంగాణ హైకోర్టు-






భారత అదనపు సొలిసిటర్ జనరల్ శ్రీ బి. నరసింహ శర్మ సందర్శించారు. సీబీసీ, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్‌తో కలిసి రాజ్యాంగ దినోత్సవం, వందేమాతరంఏ150 సమాచార ప్యానెళ్లను శ్రీ నరసింహ శర్మ ఆసక్తిగా తిలకించారు. అనంతరం కేశవ్ మెమోరియల్ న్యాయ కళాశాల (కేఎంసీఎల్) విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ,ఃభారత ప్రాచీన రాజధర్మ సూత్రాలే పునాదిగా ఉన్న మన రాజ్యాంగం అత్యున్నత ధర్మమని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంలోని ప్రవేశికను అర్థం చేసుకోవాలనీ,ఃజాతీయ సమగ్రతను కాపాడాలని, రాజ్యాంగ నిర్మాతలు అందించిన ఫలాలను గుర్తుంచుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. విధులతో పాటే హక్కులు లభిస్తాయని గుర్తు చేస్తూ... రాజ్యాంగ విలువలను సామాన్య ప్రజలకు చేరవేయాలని ఆయన యువతకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులతో మాటామంతీలో భాగంగా చట్టం, రాజ్యాంగ సంబంధిత అంశాలపై విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు అదనపు సొలిసిటర్ జనరల్ సమాధానమిచ్చారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శన బుధవారం ప్రారంభమవగా... ఈ నెల 30 వరకు అందుబాటులో ఉంటుంది.

## కేసీఆర్ ఓఎస్‌డీని విచారించిన సిట్

మొదటిపేజీ తరువాయి..

రాబట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉన్నతాధికారులతో సమీక్ష



నిర్వహించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన రాజశేఖర్ రెడ్డిని సిట్ విచారణకు పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయగా, కీలక నిందితుడిగా ఉన్న మాజీ అధికారి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. 'బీఆర్ఎస్ సుప్రీం' ఆదేశాల మేరకే తాము పనిచేశామని రాధాకిషన్ రావు తన రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన రాజశేఖర్ రెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని వివరాలు రాబట్టాలని సిట్ భావిస్తోంది. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ కేసులో మరికొందరు కీలక వ్యక్తులను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ దర్యాప్తు ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### కవితను ఎందుకు పంపించారో చెప్పండి

జనగామ,నవంబర్27(ప్రజాజ్యోతి): కేటీఆర్ వ్యవహార శైలి నచ్చకపోవడంతోనే సొంత చెల్లెలు కవిత పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. పార్టీలో అంతర్గత కలహాలతోనే ఆమెను కావాలనే బయటకు పంపారని అన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదన్నారు. నీతులు వల్లించే నేతలు ఈ విషయంలో సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ తర్వాత భారత రాష్ట్ర సమితి పార్టీ ముక్కలు చెక్కలవుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో కడియం మాట్లాడారు. హరీశ్‌రావు సైతం పార్టీ నుంచి బయటకు వెళ్లే సమయం కోసం ఎదురుచూస్తున్నట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రంపై ఒత్తిడి తేకుండా.. కేసులకు కేటీఆర్ భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఉన్న మేరకు ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేస్తుంటే కెటిఆర్ తదితరులు కావాలనే యాగీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## రాష్ట్ర అభివృద్ధి ప్రతిబింబించేలా డాక్యుమెంట్



మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు.కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన డిజైన్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 2,600 మందిని సమ్మిట్‌కు ఆహ్వానించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

## కుంభకోణానికి ఆస్కారమే లేదు

మొదటిపేజీ తరువాయి..

మీడియాతో మాట్లాడారు . బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రియల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్



రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు.

## రాజకీయాల్లో గెలుపోటములు సహజం

మొదటిపేజీ తరువాయి..

జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660




మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గౌలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్దాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

## 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

6 వారాలకు వాయిదా వేసింది. 2019 అక్టోబర్ 24న చేపట్టిన గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ బీమపాక ఈ నెల 17వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్ 2 జవాబు పత్రాల్లో వైట్ నర్ వినియోగం, డబుల్ బబ్లింగ్ చేసిన పార్ట్ బీ పత్రాలను మూల్యాంకనం చేయడం చెల్లదని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల్లో పేర్కొంది. ట్యాంపరింగ్ జరిగినట్లు స్పష్టంగా కనిపించినప్పటికీ వాటిని పక్కన పెట్టకుండా మూల్యాంకనం చేయడం చెల్లదని స్పష్టం చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా చేసిన మూల్యాంకనం ఆధారంగా చేపట్టిన నియామకాలు



చెల్లవని రద్దు చేస్తూ మరోసారి మూల్యాంకనం చేసి అర్హుల జాబితాను విడుదల చేయాలని జస్టిస్ నగేశ్ బీమపాక ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ అంతా 8 వారాల్లో ముగియాలని టీజీపీఎస్సీని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్ అప్పీలు దాఖలు చేశారు.కాగా ఈ అప్పీలు సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులు సరిగ్గా లేవని దీనివల్ల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు నష్టపోవాల్సి వస్తుందని వాదించారు. డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని అన్నీ పరిగణలోకి తీసుకొని టీజీపీఎస్సీ నియామక ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 2019లో ఎంపికైన అభ్యర్థులు ఇప్పుడు వివిధ హోదాల్లో ఆరేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల వల్ల వాళ్లందరికీ నష్టం జరుగుతుందన్నారు. అప్పీలుపై వాదనలు విన్న సీజే ధర్మాసనం సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2015లో గ్రూప్ 2 నోటిఫికేషన్ జారీ చేశారు. 2016లో మరికొన్ని పోస్టులు కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చారు. వివిధ కేటగిరీల కింద మొత్తం 1,032 పోస్టులకు 2016 నవంబరులో పరీక్షలు నిర్వహించారు. కొంత మంది అభ్యర్థులు వైట్ నర్ ఉపయోగించారని మరికొంత డబుల్ బబ్లింగ్ చేశారని 2017లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసింది. సాంకేతిక కమిటీ హైకోర్టుకు కొన్ని సూచనలు సమర్పించింది. దాని ప్రకారం ఓఎంఆర్ షీట్ లోని పార్ట్ ఏ లో వ్యక్తిగత వివరాలు, బుక్ లెట్ నెంబరుకు సంబంధించి చెరిపివేతలున్నా సమస్య కాదని తెలిపింది.పార్ట్ బీలో 150 ప్రశ్నల విషయంలో వైట్‌నర్ వాడినట్లు గుర్తిస్తే ఆ జవాబులను పరిగణలోకి తీసుకోవద్దని సాంకేతిక కమిటీ సూచించింది. దీని ఆధారంగా మూల్యాంకనం చేసి 2019 అక్టోబరులో అర్హుల జాబితా ప్రకటించి నియామకపత్రాలిచ్చారు. ట్యాంపరింగ్ జరిగినా మూల్యాంకనం చేసి అర్హులను ఎంపిక చేశారంటూ మళ్లీ 6 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై సుదీర్ఘ విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ బీమపాక నియామకాలు రద్దు చేస్తూ ఈనెల 17వ తేదీన తీర్పు వెలువరించారు.

### ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రామాణికం కాదు


మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడి ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. తమిళనాడు, కేరళ, బంగాల్‌లో సర్ కసరత్తుపై ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. 'ఆధార్ అనేది సంక్షేమ పథకాలను పొందేందుకు రూపొందించిన చట్టబద్ధ పత్రం మాత్రమే. ఒక వ్యక్తికి రేషన్ ఇవ్వడం కోసం ఆధార్‌ను మంజూరు చేసినందుకు, వాళ్లన్ని తప్పసరిగా ఓటరుగా చేయాలా? పక్క దేశానికి చెందిన ఓ వ్యక్తి ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే, అతడికి కూడా ఓటు హక్కు ఇవ్వాలా? ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే అధికారం ఈసీకి ఉంది' అని ధర్మాసనం పేర్కొంది. కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందని చెప్పారు. వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక, తమిళనాడు, కేరళ, బంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది. మరోవైపు, దిల్లీలో వాతావరణ కాలుష్యం అధికంగా ఉన్నందున వర్చువల్ విధానంలో విచారణలను చేపట్టే యోచనలో సుప్రీంకోర్టు ఉంది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించాలన్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ తాను అనారోగ్యానికి గురైన విషయాన్ని వెల్లడించారు. వర్చువల్ విధానంలో విచారణకు హాజరయ్యేందుకు అనుమతించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు విజ్ఞప్తి చేశారు. ఉదయపు నడకకు వెళ్లినప్పుడు తీవ్ర కాలుష్యం కారణంగా తాను కూడా అస్వస్థతకు గురయ్యానని సీజేఐ వెల్లడించారు. అరవై ఏళ్లకు పైబడిన న్యాయవాదులు వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. బార్ అసోసియేషన్ అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. దశాబ్దానికిపైగా తీవ్ర అస్వస్థతకు గురై అచేతన స్థితిలో, స్పృహ లేకుండా ఉన్న 31ఏళ్ల యువకుడికి కారుణ్య మరణాన్ని ప్రసాదించేందుకు సంబంధించి వైద్య మండలిని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు నోయిడా జిల్లా ఆస్పత్రికి జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం బుధవారం సూచనలు చేసింది. ఆ యువకుడి తండ్రి చేసిన కారుణ్య మరణం అభ్యర్థనపై వైద్యపరమైన అన్ని అంశాలను పరిశీలించి రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని తెలిపింది.

### సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

మొదటిపేజీ తరువాయి..

దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా



కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

### బతుకమ్మకుంట వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘించారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి చర్యలు తీసుకో వద్దంటూ ఆయన సూచించింది. అంతేకాకుండా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ రంగనాథ్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కానీ కోర్టుకు హైడ్రా కమిషనర్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967